# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 30, జూలై 2025 | 16 పేజీలు








# అక్కడ.. ఇక్కడ.. అదే తంతు

2 లో..

**127 కోట్ల మోతే కెనాల్ పనులు బాధలయింపు**

**తుంగలో తొక్కిన గవర్నమెంట్ రీ ఆర్గనైజషన్ నిబంధన**

**ప్రమోషన్ ఇప్పిచిన వారికె పనుల కమిషన్‌ల కోసం వర్క్ బదిలీ**

**రిటైర్ మెంట్ కోసం 3డివిజన్‌ల సహకారం ఒక్క డివిజన్ తిరస్కారం**

**ఆ శ్రీనివాసుడి గుప్తా నిధిలో రిటైర్ మెంట్ ఏర్పాట్లు**

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : హన్మకొండ ఇరిగేషన్ శాఖలో చీఫ్ ఇంజనీర్, కరీంనగర్ లో సూపరింటెండెంట్ అఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు. రేపు ఆయన పదవి పుణ్య కాలం కాస్త ముగియనుంది. అయన పదవి విరమణ కార్యక్రమం కోసం అయన చేసే హంగామా ఆయనకే ముప్పు వచ్చి పడింది. కొసరు కోసం చేసే ప్రయత్నం అస్సలుకే చెడింది.అయన పదవిలో చేసిన బాగోతలు ఆయనకు దగ్గరి వారే అయన శ్రీరంగ నీతులు ఒక్కొకటి బయట పెడుతున్నారు.

# గోదావరికి వచ్చే భక్తులపై పోలీస్ శాఖ నిఘా

**వ్యర్థాలను దహనం చేయడం వల్ల ఉత్తమమైన ఎరువుగా వినియోగించవచ్చు..**

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**- కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**

**-సరస్వతి ఘాట్ వద్ద గోదావరి ఉధృతి పరిశీలనఉంచాలి**

**- పిండ ప్రధానం చేయు భవనాన్ని అందుబాటులోకి తేవాలి..**



16వ పేజీలో...

కాళేశ్వరం, జులై 29, ప్రభాతవార్త : ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను దహనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఉత్తమమైన ఎరువుగా వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యర్థాల దహన వాటికను పరిశీలించి దహన ప్రక్రియ, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**బలహీనపడిన వంతెనలను పరిశీలించిన ఎస్ఈ**



మన్యంలో మట్టి కొట్టుకుపోతున్న రోడ్లపై ప్రభాతవార్త అనేక కథనాలు పతాక శీర్షికన ప్రచురించింది. ఏళ్ల గడుస్తున్న చర్ల వెంకటాపురం ప్రధాన రహదారి అభివృద్ధికి బాటలు పడలే. నిత్యం ఈ రహదారులు అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీల రాకతో రోడ్లు ధ్వంసం అవుతున్న తీరుపై ప్రభాత వార్త చేసిన అక్షర పోరాటం రాష్ట్రస్థాయిలో ఆర్ అండ్ బి శాఖ అధికారులను తట్టి లేపింది. అనేకమార్లు ఎందరో వాహనదారులు, అత్య వసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందక నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడిన అనారోగ్య బాధితుల కథనాలపై ప్రభాత వార్త కథనాలు, కొన్ని రోజులుగా ఈ రహదారిలో ప్రయా ణించలేక ప్రగతి రథచక్రం కూడా (టీజీఎస్ఆర్టిసి) పడకేసిన సంగతి రాష్ట్ర స్థాయిలో తీవ్ర చర్చాంశని యమై విషయం పాఠకులకు విధితమే...

2 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త

# ఎట్టకేలకు కదలిక

**రహదారి పునర్నిర్మాణ పనులకు 44 కోట్ల రూపాయల ప్రతిపాదనలు...**

**ప్రభుత్వ అనుమతులు రాగానే రోడ్డు పునర్నిర్మాణ పనులు షురూ...**

**త్వరలో వెంకటాపురం, చర్ల ప్రధాన రహదారికి మోక్షం...**

**45 రోజులుగా మన్యంలో కదలని ప్రగతి రథచక్రం...**

**రహదారి మరమ్మత్తు పనులు రెండు వారాల్లో ప్రారంభం...**

**అధిక లోడుతో వెళుతున్న ఇసుకలారీల వలనే రోడ్లు విధ్వంసమన్న అధికారులు**

**ఆర్అండ్‌బిశాఖ అధికారులలో...**

**ప్రభాత వార్త కథనాలకు ఆర్అండ్‌బి శాఖలో స్పందన**

**నకిలీ దస్తావేజుల రాకెట్**

# గుట్టు రట్టు

**పదిహేను మంది నిందితులు అరెస్టు**

**ప్రభుత్వ ఖజానాకు నష్టం చేస్తున్న కేటుగాళ్ళు**

**వివరాలు వెల్లడించిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా**



2వ పేజీలో...

వరంగల్ క్రైం, ప్రభాతవార్త : ప్రభుత్వ ఖజానాకు నష్టం చేస్తూ బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్ల తయారీకి పాల్పడిన ముఠాను గ్రేట ర్ వరంగల్ పోలీసులు అరెస్టు చేశా రు. రెండు వేర్వేరు సంఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిస్తూ బోగ స్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్లను తయారీ చేసున్న రెండు ముఠాలకు సంబం ధించి 15 మందిని అదు పులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్, హన్మకొండ, మీల్స్ కాలనీ, కెయూ సి పోలీసులు ఆర్.టి.ఏ అధికారులతో సంయుక్తంగా అరెస్టు చేయగా మరో ఐదుగురు నింది తులు పరారీలో ఉన్నారు.

# కరీంనగర్‌లో అదే తంతు...

**127 కోట్ల మోతే కెనాల్ పనులు బాధలయింపు...**

తుంగలో తొక్కిన గవర్నమెంట్ రీ ఆర్గనైజషన్ నిబంధన..

ప్రమోషన్ ఇప్పిచిన వారికె పనుల...

కమిషన్‌ల కోసం వర్క్ బదిలీ..

రిటైర్ మెంట్ కోసం 3డివిజన్‌ల సహకారం...

ఒక్క డివిజన్ తిరస్కారం...

ఆ శ్రీనివాసుడి గుప్తా నిధిలో రిటైర్ మెంట్ ఏర్పాట్లు....

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** హన్మకొండ ఇరిగేషన్ శాఖలో చీఫ్ ఇంజనీర్, కరీంనగర్ లో సూపరింటెండెంట్ అఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు. రేపు ఆయన పదవి పుణ్య కాలం కాస్త ముగియనుంది. అయన పదవి విరమణ కార్యక్రమం కోసం అయన చేసే హంగామా ఆయనకే ముప్పు వచ్చి పడింది. కొసరు కోసం చేసే ప్రయత్నం అస్సలుకే చెడింది.అయన పదవిలో చేసిన బాగోతలు ఆయనకు దగ్గరి వారే అయన శ్రీరంగ నీతులు ఒక్కొకటి బయట పెడుతున్నారు. తోటి ఉద్యోగస్థుల కు టార్గెట్ ఇవ్వడమే ఆయన చేసుకున్న పాపం.ఆయన బంధారాం మొత్తం ఒక్కొకటి బయట పెడుతున్నారు. కరీంనగర్ లో నాల్గు డివిజన్లు చీఫ్ ఇంజనీర్ ఉద్యోగ బదిలీల్లో 3మాత్రమే బదిలీకి అయ్యే ఖర్చు పవట్టుకోవడానికి ఒప్పుకున్నారట. ఇంకొకరు నాకు సంబంధం లేదని మోరాయించాడు. డివిజన్ అధికారులు స్వయంగా కొంత డబ్బులు వేసుకొని, ఇంకొంత కాంట్రాక్టర్ ల వద్ద వేసుకుని అయ్యగారి వీడ్కోలుకు భారీ ఏర్పాటు చేశారు. పెండ్లికి పిలిచినట్లు కార్డ్స్ ప్రింట్ చేసి పిలిస్తున్నారు. ఆ రంగా రంగా వైబావానికి ముహూర్తం కారారు అయ్యింది. వేడుక హాలు డెకరేషన్ పనులు నడుస్తున్నాయి.ఇక మిగిలింది ముహూర్త సమయం మాత్రమే. ముహూర్త సమయానికి అన్ని సక్రమంగా జరగాలి అని అధికారులు, ఆ శ్రీనివాసుడి గుప్తా నిధి తో ఏర్పాట్ల లో మునిగారు. 127 కోట్ల పనులు దారి మళ్లింపు మోతే కెనాల్ పనులు 2020 లో పనులకు జి ఓ వచ్చింది. అట్టి పనులను కరీంనగర్ నుండి వేముల వాడకు మళ్లీచినట్టు ఆరోపణలు ఉన్నాయి. బీ ఆర్ ఎస్ గవర్నమెంట్ లో రీ ఆర్గనైజషన్ పనులు ఎవరి జ్యూడిషల్ లోనే చేయాలనే నిబంధన ఉండగా,నిబంధనలు తుంగలో తొక్కి నట్లు సిబ్బంది విమర్శలు చేస్తున్నారు. ప్రదానంగా 4కాలువల పనులు మంజూరి అయ్యాయి. ల్యాండ్ అక్విప్మెంట్ అయ్యే వరకు ఆగి,డబ్బులు మంజూరి కాగానే పని బదిలీ చేసినట్లు వార్తలు ఉన్నాయి.అట్టి పనులు అయన ఉద్యోగ బదిలీ, ప్రమోషన్ లో సహకరించిన వారికి కట్టపెట్టినట్లు సమాచారం.ఏది ఏమైనా ఆయన రిటైర్ మెంట్


GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT
Present:
Sri. G.Ashok Kumar B.E.,
Superintending Engineer,
Irrigation Circle, Jagtial

మొహూర్తం తో పాత పెంట బయటకు వచ్చింది.

## ఇరిగేషన్ శాఖలో సి ఇ అక్రమాలు ... ఆకుల రాజేందర్, అధ్యక్షులు.. బైరీ సోమయ్య కార్యదర్శి (టీ ఎన్ జి ఓస్ యూనియన్ )

ఇరిగేషన్ శాఖ సి ఇ వరంగల్ ఇంచార్జ్ రిటైర్మెంట్ ముందు తనను ఎవరు ఏమీ చేయలేరు అనుకుంటూ శాఖలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు అని ఆకుల రాజేందర్ అధ్యక్షులు బైరీ సోమయ్య కార్యదర్శి (టీ ఎన్ జి ఓస్ యూనియన్ )వార్త దినపత్రికకు ఒక్క ప్రకటనలో తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ నుండి సూపర్డెంట్ ప్రమోషన్ల విషయం లో కోర్టులో పెండింగ్లో ఉన్న ,ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న పట్టించుకోకుండా అడ్డదారిలో అనర్హులకు ప్రమోషన్లు ఇవ్వడం వలన అర్హులైన వారు సీనియార్టీ కోల్పోతున్నారు అని వారు తెలిపారు.ఇట్టి విషయమై టీఎన్జీవో యూనియన్ పక్షాన అనేకసార్లు వారికి వినతులు ఇచ్చిన పట్టించుకోకుండా అక్రమ ప్రమోషన్లు,బదిలీలు, కారుణ్య నియామకాలు,డిప్యుటేషన్ లు చేపట్టినట్టు తెలిసినది అని వారు తెలిపారు.కాంట్రాక్ట్ పనులు, రీ ఎస్టిమేషన్లు, టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించిన విషయాల్లో నిధులు గోల్ మాల్ జరిగినట్టు అనేక కథనాలు వెలువడ్డాయి.(మిడ్ మానేర్ పనుల అవకతవకలపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతున్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.ఇట్టి విషయాలపై ఉన్నతాధికారులు స్పందించి ఎంక్వయిరీలకు ఆదేశించాలి.సంబంధిత ఫైల్స్ ని వెంటనే సీజ్ చేసి అక్రమాలకు పాల్పడిన సి ఇ పై తగిన చర్యలు తీసుకోవాలని టీఎన్జీవో యూనియన్ పక్షాన సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.త్వరలోనే కేంద్ర సంఘం నాయకత్వంలో ఇట్టి విషయాలపై ప్రభుత్వానికి మరియు ఈ ఎన్ సీ కి ఫిర్యాదు చేస్తాం అని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అతనిపై వెంటనే చర్య తీసుకోవాలి అని వారు డిమాండ్ చేశారు.

# ఎట్టకేలకు ఆర్అండ్‌బిశాఖ అధికారులలో కదలిక...

బలహీనపడిన వంతెనలను పరిశీలించిన ఎస్ఈ రాఘవరెడ్డి...

ప్రభాత వార్త కథనాలకు ఆర్అండ్‌బి శాఖలో స్పందన

రహదారి పునర్నిర్మాణ పనులకు 44 కోట్ల రూపాయల ప్రతిపాదనలు...

ప్రభుత్వ అనుమతులు రాగానే రోడ్డు పునర్నిర్మాణ పనులు షురూ...

త్వరలో వెంకటాపురం,చర్ల ప్రధాన రహదారికి మోక్షం...

45 రోజులుగా మన్యంలో కదలని ప్రగతి రథచక్రం...

రహదారి మరమ్మత్తు పనులు రెండు వారాల్లో ప్రారంభం...

అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీల వలనే రోడ్లు విధ్వంసమన్న అధికారులు...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త :** మన్యంలో మట్టి కొట్టుకుపోతున్న రోడ్లపై ప్రభాతవార్త అనేక కథనాలు పతాక శీర్షికన ప్రచురించింది.ఏళ్లు గడుస్తున్న చర్ల వెంకటాపురం ప్రధాన రహదారి అభివృద్ధికి బాటలు పడలే. నిత్యం ఈ రహదారులు అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీల రాకతో రోడ్లు ధ్వంసం అవుతున్న తీరుపై ప్రభాత వార్త చేసిన అక్షర పోరాటం రాష్ట్రస్థాయిలో ఆర్ అండ్ బి శాఖ అధికారులను తట్టి లేపింది. అనేకమార్లు ఎందరో వాహనదారులు, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందక నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడిన అనారోగ్య బాధితుల కథనాలపై ప్రభాత వార్త కథనాలు, కొన్ని రోజులుగా ఈ రహదారిలో ప్రయాణించలేక ప్రగతి రథచక్రం కూడా (టీజీఎస్ఆర్టిసి) పడకేసిన సంగతి రాష్ట్రస్థాయిలో తీవ్ర చర్చాంశనియమై విషయం పాఠకులకు విధితమే...ఈ క్రమంలో మంగళవారం రోడ్లు భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాఘవరెడ్డి వెంకటాపురం,చర్ల ప్రధాన రహదారి స్థితిగతులను పరిశీలిస్తూ ఈ రహదారిపై ఉన్న వంతెనలను నిషితంగా పరిశీలించారు.వెంకటాపురం ,చర్ల ప్రధాన రహదారి మరమ్మత్తు పనులు రెండువారాల్లో ప్రారంభమవనున్నట్లు రోడ్లు భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాఘవరెడ్డితెలిపారు. వెంకటాపురం అతిథి గృహంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రహదారి పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి రూ.44 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ప్రభుత్వ, సాంకేతిక మంజూరులు లభించగానే రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఇప్పటికే రహదారిపై ఏర్పడిన గుంటలను పూడ్చటానికి 2 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయ్యాక రెండు వారాల్లో మరమ్మత్తులు మొదలవుతాయని తెలిపారు.వీరభద్రారం వద్ద కుక్కమాకు వంతెనపై భారీ వాహనాల రాకపోకలు,ఇసుక లారీల వల్ల బ్రిడ్జిపై ఒత్తిడి పెరిగిందని, ఆ వంతెనను పూర్తిగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. వెంకటాపురం చర్ల ప్రధాన రహదారిపై సుమారు 40 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలను తరచూ తనిఖీ చేస్తామని తెలిపారు. వెంకటాపురం చర్ల ప్రధాన రహదారి స్థితిగతులను పరిశీలించడానికి వచ్చిన ములుగు జిల్లా ఆర్ అండ్ బి ఈఈ సాంసింగ్ ను రహదారి పునర్నిర్మాణానికి 44 కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపిన విషయంపై ప్రభాత వార్త ప్రతినిధి చరవాణిలో సమాచారం కోసం సంప్రదించగా యాకన్నగూడెం సరిహద్దు ప్రాంతం నుండి వెంకటాపురం మండల కేంద్రానికి దగ్గరగా రోడ్లు మరమ్మతులు చేయడానికి 44 కోట్ల రూపాయల అంచనాతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.





## నకిలీ దస్తావేజుల
# రాకెట్ గుట్టు రట్టు

పదిహేను మంది నిందితులు అరెస్టు

ప్రభుత్వ ఖజానాకు నష్టం చేస్తున్న కేటుగాళ్ళు

వివరాలు వెల్లడించిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా

**వరంగల్ క్రైం జులై 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఖజానాకు నష్టం చేస్తూ బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్ల తయారీకి పాల్పడిన ముఠాను గ్రేటర్ వరంగల్ పోలీసులు అరెస్టు చేశారు. రెండు వేర్వేరు సంఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిస్తూ బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్లను తయారీ చేసున్న రెండు ముఠాలకు సంబంధించి 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్, హన్మకొండ, మీల్స్ కాలనీ, కెయూసి పోలీసులు ఆర్.టి.ఏ అధికారులతో సంయుక్తంగా అరెస్టు చేయగా మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. పట్టుబడిన నిందితుల నుండి 6 డెస్క్ టాప్ కంప్యూటర్లు, 2 ల్యాప్ టాప్లు, 2 థర్మల్ ప్రింటర్స్, 17 సెల్ ఫోన్ల తో పాటు కంప్యూటర్ చిఫ్ తో కూడిన పివిసి కార్డులు, కార్డు ప్రింటింగ్ కు అవసరమైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో హన్మకొండ వరంగల్ జిల్లాకు సంబందించిన వారు ఉండగా ప్రస్తుతం పరారీలో లక్ష్మమ్మ, సతీష్, వేల్పుల ప్రశాంత్, దేవులపల్లి శ్రావణ్, మామిడి రాజు !! భూపాలపల్లి రాజు వున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా వివరాలను వెల్లడిస్తూ ఫైనాన్స్ ద్వారా వాహనాలు కొనుగోలు చేసిన వాటి వాయిదాలు తిరిగి చెల్లించని పక్షంలో ఫైనాన్స్ సంస్థలు స్వాదీనం చేసుకున్న వాహనాలను సదరు వాహన ఫైనాన్స్ సంస్థలు తిరిగి విక్రయించే సమయంలో తప్పని సరిగా ప్రేష్ రిజిస్ట్రేషన్ కార్డు కొసం ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. వాహన ఫైనాన్స్ సంస్థలు అలా చేయకుండా స్వాధీనం చేసుకున్న వాహనాలను నేరుగా స్థానికంగా వున్న వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో పాటు ఓరిజినల్ వాహన రిజిస్ట్రేన్ కార్డు లేకుండా వాహనాన్ని విక్రయించేవారు. దీనితో నిందితులు కన్సల్టెన్సీ ద్వారా విక్రయించే వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్ ద్వారా సేకరించి, ఆన్లైన్ లో కొనుగొలు చేసిన పి.వి.సి. కార్డ్ లపై ఆర్.టి.ఓ కార్యాలయం నుండి అక్రమంగా వివిధ మార్గాల్లో సేకరించిన ఒరిజినల్ కార్డులపై థర్మల్ ప్రింటింగ్ మిషన్ ద్వారా ఒరిజినల్ తరహాలో రిజిస్ట్రేషన్ కార్డులను తయారు చేసి కన్సల్టెస్టీ వ్యాపారస్తులకు అందించడంతో కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహన ఫైనాన్స్ సంస్థల నుండి కొనుగోలు వాహనాలను ప్రజలకు విక్రయిస్తూ బోగస్ రిజిస్ట్రేషన్ పత్రాలను ఉపయోగించి ఆన్లైన్ లో ఫ్రెష్ రిజిస్ట్రేషన్ లను ఆర్.టి.ఏ నుండి జారీ చేయిస్తున్నారు. మరో సంఘటనలో కె.యూ.సి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులందురు ఆర్.టి.ఏ బ్రోకర్లుగా పనిచేస్తూ ఫిట్నెస్ సర్టిఫికేట్ రెన్యూవల్ అవసరం ఉన్న వాహనాలకు ఓనర్ షిప్ ట్రాన్స్ఫర్ సమయంలో ఆర్.టి.ఏ నిబంధనల ప్రకారం వాహన భీమ పత్రాలు తప్పనిసరి కావున దానిని ఆసరాగా చేసుకొని, అవసరమైన భీమా పత్రాల కొసం ఈ ముఠా సభ్యులు ముందుగా ఒక ఓరిజినల్ భీమా పాలసీని తీసుకొని, వారికి వున్న పరిజ్ఞానంతో పాలసీపై ఉన్న వివరాలను మార్చి వాటి స్థానంలో వారికి కావల్సిన వాహన వివరాలు, కావాల్సిన పాలసీ గడువు తేదీలతో కూడిన బోగస్ వాహన పాలసీలను రూపొందించేవారు. రెండు వేర్వురు సంఘటనల్లో హన్మకొండ పోలీసులు ఆరుగురుని అరెస్టు చేయగా, మీల్స్ కాలనీ పోలీసులు ఆరుగురుని, కెయూసి పోలీసులు మరో ముగ్గురుని అరెస్టు చేసారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన వరంగల్ ఏసిపి శుభం ప్రకాశ్, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, బాబులాల్, పవన్ కుమార్ మరియు కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రమేష్, శివకుమార్‌తో పాటు, టాస్క్‌ఫోర్స్, కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బందిని సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.



**BEFORE THE CHIT ARBITRATOR/DEPUTY REGISTRAR OF CHITSAT KHAMMAM, DISTRICT**

**ARB/DISPUTE NO. 29 OF 2025**

**Between:**

NARAPOGU SRINIVASA RAO S/o Basavaiah R/o Mandalapalli vill, Dammapeta (M), Khammam Dist And

**Disputant**

Mr. Kapil Chits (Kosta) Private Limited & 2 Others Sathupally Branch

**Opponents**

1. Kapil chits (Kosta) Private limited, Chairman Kasuganti Vaman Rao S/o Kasuganti Laxmi Narasimha Rao, KAPIL TOWERS, 14th Floor, Gachi Bowli near Wipro Circle, Opp: ICICI Towers Financial District. Hyderabad-500032, Rep., by its Chairman
2. Kapil chits (Kosta) Private limited, Zonal Office H.No 7-3-284, 2nd Floor, Dwaraka Nagar, Khammam Pincode 507002, Rep., by its MD.J.RAJKUMAR
3. Kapil Chits (Kosta) Private Limited, Sathupally Branch N.V.R Complex near Bus Stand, Sathupally, Pincode-507303, Rep., by its Branch Manager / Foreman

**Opponents**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.8,41,500=00 of Chit No. FSLT06J-27 against you and others and where as the above Arbitration/ Dispute is posted to for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar 2025 at 11:30 AM the matter of Chits/Arbitrator, Khammam on the above said date will be determined setting you exparte. 12/08/2025 at

**Sd /**

**DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, Khammam**

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

*తుంగతుర్తి . జూలై 29. ప్రభాతవార్త*

వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ బైన రమ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ పాఠశాల యందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చెందుతాయని అన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం



ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న ,యాదగిరి, ఆశాలు చిత్తలూరి రమ, నేలమ్మ ,మేరమ్మ ,పద్మ, ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

*తుంగతుర్తి. జులై 29. ప్రభాతవార్త*

కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల/పాఠశాల లో ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ సంధ్యారాణి మంగళవారం ఓ ప్రకటన తెలిపారు. ఖాళీగా ఉన్న సిఇసి,హెచ్ఇసి గ్రూపుల్లో ఎంపికైన వారికి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థిని మార్చి 2025 పదవ తరగతి తెలుగు లేదా ఇంగ్లీష్ మాధ్యమంలో ఉత్తీర్ణురాలై ఉండాలి అని తెలిపారు. ఈనెల 31న ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అసలు ధ్రువీకరణ (కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ, ఒరిజినల్ టి సి, బోనో ఫైడ్ ఆధార్ కార్డు ,) పత్రాలు , మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, మూడు చెట్ల జిరాక్స్ లతో హాజరుకావాలని తెలిపారు అదే రోజు సాయంత్రం అర్హుల జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

*నూతనకల్.. జులై 29 ప్రభాతవార్త*



..సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున అధికార పార్టీలో ఉన్న లోపాలను ఎత్తి చూపిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలను నిరంతరం ఏదో ఒక సాకు చూపెడుతూ కేసుల పాలు చేస్తు అధికార పార్టీ అండదండలతో పోలీసు యంత్రాంగం అక్రమ కేసులు బనాయించడం ఏమాత్రం సమంజసం కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాల్లసింగారం గ్రామానికి చెందినటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలు రోజువారి పనులు చేసుకుంటూ అధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని సోషల్ మీడియాలో యాక్టివ్ గా పనిచేస్తున్న, పార్టీకి సానుభూతిపరులుగా ఉన్న కార్యకర్తలను 27వ తారీకు గ్రామ పంచాయతీ కార్యాలయం శిలాఫలకాన్ని ధ్వంసం చేశారన్న సాకుతో సంబంధం లేకుండా వేరువేరు ప్రాంతాల్లో ఉంటున్న వారిపై స్థానిక అధికార పార్టీ నాయకుల సహకారంతో పోలీసులు అనవసర కేసులు బనాయించడం, వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా చేయడం ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని, ఏ విధమైన ఎంక్వయిరీ లేకుండానే ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దేనికి సంకేతమని, పోలీసు యంత్రాంగం అధికార పార్టీ అండతో ప్రశ్నిస్తున్న వారిపై నిర్బంధమైన కేసులకు గురిచేసి ఈరోజు జరిగిన ఘటన మనసులో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున యాక్టివ్ గా ఉన్నటువంటి కార్యకర్తలను ఏదో రకంగా వారిని ఇబ్బందులకు గురి చేయాలని అధికార పార్టీ నాయకులు పోలీసు యంత్రంగాన్ని ఉపయోగించుకొని వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందుల గురి చేస్తే తస్మాత్ జాగ్రత్త చూస్తూ ఊరుకోమని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని అలాంటి వాటికి తలాగ్గకుండా పోలీసు యంత్రాంగం పాక్షి కంగా పారదర్శకంగా కేసులను విచారించి దోషులు ఎవరో తేల్చాలి తప్ప ఏ విచారణ లేకుండానే తప్పుడు కేసులను బనాయించడం మంచి పద్ధతి కాదని పోలీసులు ఒకసారి ప్రతిపక్షం మీద కేసులు చేసేటప్పుడు పరిశీలన చేసుకోవాలని గతంలో జరిగిన ఘటన,ఈరోజు జరిగిన ఘటన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అవసరమైతే న్యాయ పోరాటానికి ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చూడి లింగారెడ్డి, గాడుదుల లింగరాజు యాదవ్, కొచ్చర్ల బాబు,బత్తుల విద్యాసాగర్,రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ ఉపాధ్యాయుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి.

*మోతె..జూలై 29 ప్రభాత వార్త.*

.ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,



దీంతోపాటు గుర్తింపు కార్డు, ఆరోగ్య బీమా కార్డును వెంటనే జారీ చేయాలని టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె. నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం మోతె మండల కేంద్రము,మామిళ్లగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్కువ జీతాలు, అధిక పనిభారం తో సేవలందిస్తున్న ఉపాధ్యాయుల గౌరవాన్ని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు జాన్ మియా, జిల్లా కార్యదర్శి వీరయ్య, నరసయ్య, చాంద్ పాషా, డీ.రాములు , ఎస్ కె. సైదులు, కే. ఉప్పలయ్య, చిరంజీవి, ఉపేందర్, మల్లేష్,వి.రమేష్ ,సునీత,స్వప్న, శ్రీలత, ప్రసన్న, గౌతమి, మోనిక, శారద తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

*తుంగతుర్తి. జూలై 29. ప్రభాతవార్త*

కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 31న జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (గిగిది।) జిల్లా కమిటీ సభ్యులు దర్శనం రమేష్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన కార్మిక వర్గం అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా దిన దిన గండంగా బ్రతుకును వెళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటల పెంపు జీవో 282లో వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. నాలుగు లేబర్ కోడ్లని విరమించుకోవాలని, రాష్ట్ర అసెంబ్లీలో



లేబర్ కోడ్లని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిట్టగడప నాగయ్య,నాగార్జున్, కలకోట్ల సందీప్,బత్తుల మల్లయ్య, పెరక దానయ్య,మణమ్మ, కలకుట్ల ఎల్లమ్మ ,పానుగంటి అబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక విధానంతో ఉద్యాన పంటలను సాగు చేయాలి

*సూర్యాపేట టౌన్, జులై 29 ప్రభాత వార్త.*



రాయతీలను సద్వినియోగం చేసుకొని రైతులు నూతన సాంకేతిక విధానంతో ఉద్యాన పంటను సాగు చేయాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిల్లలు మర్రి, బాలేంల, ఎర్కారం గ్రామంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగును ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పంటలను పండించాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలకు కూరగాయ తొడలు పెంపకానికి, ఆయిల్ ఫామ్ తోట సాగు రైతుల అందిస్తున్నామన్నారు. తుమ్మర బిందు సేద్యం పరికరాలకు ఎస్ సి, ఎస్ టి రైతులకు ఉచ్చితంగా, బీసీ రైతులకు 90 రాయితీ, జనరల్ రైతులకు 5 ఎకరాల వరకు 90 రాయుతి ఐదు ఎకరాలు పైబడిన రైతులకు 80 రాయుతి తో డ్రిప్ అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యనాల సుధాకర్ రెడ్డి, సురేష్,తో పాటు రైతులు పాల్గొన్నారు..

# కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

*సూర్యాపేట టౌన్, జులై 29, ప్రభాతవార్త:*

కామ్రేడ్ ఓంకా ర్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగులో సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ పార్టీ సభ్యురాలు ఏపూరి పిచ్చమ్మ లకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించడం జరిగింది. అనంతరం వారుమాట్లాడుతూ ఎం సిపిఐయు వ్యవస్థాపక నాయకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా మన జిల్లాలో ఆగస్టు 8వ తారీఖున రైతాంగ సమస్యలు, భూ పోరాటాల పై ఓంకార్ పాత్ర అంశంపై రౌండ్ టేబుల్ నిర్వహించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశాలకు వామపక్ష అఖిలపక్ష పార్టీలను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. కామ్రేడ్ ఓంకార్ ఏపూరు గ్రామంలో జన్మించి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలలో ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి అనర్గళంగా రెండున్నర గంటలు అసెంబ్లీలో మాట్లాడి అసెంబ్లీ టైగర్ గా పేరు పొందారని తెలిపారు. శతజయంతి వార్షికోత్సవాలను సంవత్సరం పాటు నెలకు ఒక కార్యక్రమం చొప్పున పార్టీ జిల్లా కమిటీ తీసుకొని పనిచేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆత్మకూరు ఎస్ మండలం గట్టికల్లు గ్రామంలో బచ్చు కోటయ్య మోరపాక ఉగ్రయ్య ల సహాయ సహకారాలతో విగ్రహ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసినందుకు వారికి జిల్లా కమిటీ తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ గట్టికలు గ్రామంలో విగ్రహ నిర్మాణ చేయుటకు పార్టీ జిల్లా నాయకత్వం పూనుకోవాలని ఆ దిశగా అన్ని గ్రామ శాఖలు పనిచేయాలని తెలిపారు. త్వరగా విగ్రహావిష్కరణకు సహకరించాలని ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్క శ్రీనివాస్, నలుగురి రమేష్, వేముల పెద్ద నరసయ్య, శ్రీరామోజు ఉమేష్ ,సోమగాని వెంకన్న నూక పంగు వైభవ్, గుంటక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి

### -క్రీడా పాఠశాలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు

### -శాలువాతో సన్మానించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*కాళేశ్వరం, జులై 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కోలా శాన్వి, గంట హరిచందన, నాగుల తులసిలు రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన సందర్భంగా వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శాలువాతో ఘనంగా సన్మానించారు. జులై 1న హైదరాబాద్‌లోని హకీంపేట క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో పాల్గొన్న ముగ్గురు విద్యార్థులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఎంపికకావడం పట్ల ఆయన అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు అథ్లెటిక్స్ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారని తెలిపారు. కార్యక్రమంలో లేతకరి రాజబాబు, మెంగాని అశోక్, చల్ల తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, కోల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చేనేత కార్మికుల రుణమాఫీ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో అర్హత కలిగిన 140 మంది చేనేత కార్మికుల రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి, రాష్ట్ర కమిటీకి సిఫారసు చేసినట్లు తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. రుణమాఫీ ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భారం తగ్గి, వారి జీవనోపాధులు మెరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏడీ శ్రీకాంత్ రెడ్డి, వరంగల్ సీఈఓ వజీర్ సుల్తాన్, ఎల్డిఎం తిరుపతి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, చేనేత శాఖ డిడి జయరాజ్, డిసిఏవో శైలజ, విచారణ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు. పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉపకరణాల కొరకు ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జిల్లాలోని దివ్యాంగులకు ఉపకరణాలను జారీ చేయడానికి అర్హుల ధ్రువ పత్రాలను పరిశీలన పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుదారుల ధ్రువ పత్రాల పరిశీలన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. త్వరలోనే అర్హుల జాబితాను ప్రకటించి వారికి అవసరమైన ఉపకరణాలను అందిస్తామని తెలిపారు. రిట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికల్, ల్యాప్ టాప్, హై గ్రేడ్ వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, టాబ్స్, 5జి స్మార్ట్ ఫోన్స్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో, బ్యాటరీ ఆపరేటింగ్ వీల్ చైర్ తదితర ఉపకరణాల కొరకు దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారిణి జి.మల్లీశ్వరి, జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని, డీఆర్డీఓ పీడీ, ఇంచార్జి డీఎంహెచ్ఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో ఎన్సిసి క్యాంప్‌లో శిక్షణ విజయవంతం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 29 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్సీసీ పదవ తెలంగాణ బటాలియన్, వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో జరుగుతున్న కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్6 ఆరో రోజు శిక్షణ కార్యక్రమాలు క్రమతో కూడినవిగా కొనసాగాయి. ఈ క్యాంప్‌ను కమాండెంట్ కల్నల్ ఎస్.ఎస్. రామదురై పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం ఉదయం యోగాసనాలు, ఫిజికల్ ఫిట్నెస్, ప్రత్యేక డ్రిల్ శిక్షణలు నిర్వహించబడినట్లు తెలిపారు. అంతేకాక, రిపబ్లిక్ డే 2026 ఢిల్లీ పరేడ్‌లో పాల్గొనబోయే వరంగల్ గ్రూప్ క్యాడెట్లు ఎంపిక ప్రక్రియ ఈరోజుతో పూర్తి చేయబడిందని, ఇది లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి ఆధ్వర్యంలో జరిగిందని కల్నల్ రామదురై వెల్లడించారు. క్యాడెట్ల ఉత్సాహం, ఉల్లాసం కోసం సాయంత్రం వాలీబాల్, కోకో పోటీలు నిర్వహించగా, విజేతలకు చివరి రోజు బహుమతులు అందించనున్నారు.

# ఘోర ప్రమాదం

### -స్కూల్ వ్యాన్ కింద పడి మూడేండ్ల చిన్నారి మృతి

*మహాదేవపూర్, జులై 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఎమంగళవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం..అంబట్‌పల్లి గ్రామానికి చెందిన సింగనేని బాగ్య-మల్లేష్ దంపతుల కూతురు శ్రీహర్షిణి(3) సూరారం గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన అన్నను ఇంటి ముందు ఆగి ఉన్న స్కూల్ వ్యాన్‌లో ఎక్కించేందుకు ఇంటి నుండి బయటకు వచ్చింది. అంతలోనే చిన్నారిని మృత్యువు కబలించింది. అంబట్‌పల్లి నుండి సూరారం వెళ్తున్న క్రమంలో స్కూల్ వ్యాన్ మృత్యు రూపంలో చిన్నారిని చిదిమేసింది. వ్యాన్ టైర్ కింద చిన్నారి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్కూల్ వ్యాన్ డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు తెలిపారు. చిన్నారి మృతి చెందడంతో కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న మహాదేవపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నారు.

# ఇంగ్లీష్ విభాగంలో బివోఎస్ మీటింగ్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 29 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల్లో డిగ్రీ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి "ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్" మొదటి సంవత్సరం పాఠ్య పుస్తకం ప్రారంభించనుందని విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగం పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు పి. నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం విభాగంలో జరిగిన బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశంలో ఈ అంశాన్ని 20 క్రెడిట్లతో నూతన పాఠ్య ప్రణాళికలో భాగంగా తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కొత్త సిలబస్‌లో గద్య భాగం, కవిత్వం, నటన, నాటకం, వ్యాకరణం, లెర్నింగ్, స్టడీ, రీడింగ్, రైటింగ్ నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఉంటాయని వివరించారు. అవసరమైన పాఠ్యపుస్తకాలు వచ్చే వారం రోజుల్లో అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు, బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులు ప్రొఫెసర్ ఎం. నవీన్, డాక్టర్ రామ్ భాస్కరరాజు, డాక్టర్ శ్రీనాథ్ మరియు హైదరాబాదులోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీకి చెందిన ఎక్స్టర్నల్ మెంబెర్ ప్రొఫెసర్ శారద తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# ఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*కాళేశ్వరం, జులై 29, ప్రభాతవార్త*




మహాదేవపూర్ మండలం ఇటీవలే ఎమ్మార్పీఎస్ కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన లేతకరి అవినాష్ మంగళవారం కాళేశ్వరం ఎస్పీ గన్‌రెడ్డి తమాషా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సన్మానించి శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో చకినారపు మహేష్, లేతకరి మహేందర్, చకినారపు శశిధర్, చకినారపు అశోక్, చిట్యాల సన్నీ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

*కాటారం, జులై 29, ప్రభాతవార్త*




అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారి జాడి స్వాతి ఆదేశాల మేరకు కాటారం అటవీ రేంజ్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ కాటారం పాఠశాల ఆవరణలో అడవిలో పులుల యొక్క ప్రాముఖ్యత, వాటి యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. పండ్ల మొక్కలు జామ, ఉసిరేడు మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధన సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో పాటు అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ హెచ్.సురేందర్, జె.శ్రీనివాస్, సెక్షన్ అధికారి పొడేటి చంద్రశేఖర్, బీట్ అధికారులు మొయినోద్దిన్, రాజేందర్, అశోక్, సంజీవ్, రాజ్ కుమార్, బేస్ క్యాంపు సిబ్బంది రాజు పాల్గొన్నారు.

# మైనార్టీ ఉద్యోగులకు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 29 ప్రభాతవార్త :*

ఇటీవల ఉద్యోగ విరమణ, పదోన్నతి, డాక్టరేట్ పొందిన ఉద్యోగులను సన్మానించిన విశ్వవిద్యాలయ మైనారిటీ ఉద్యోగ సంఘం బాధ్యులు డాక్టర్ మహమ్మద్ అసిం ఇక్బాల్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజాం ఒక ప్రకటనలో తెలిపారు, ఇటీవల డిప్యూటీ రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందిన మహమ్మద్ హబీబుద్దీన్, ఉద్యోగ సంఘం ఎన్నికల లో విజయం సాధించిన మహమ్మద్ యూనిస్, మొహమ్మద్ వలిపాషా, ఉద్యోగ విరమణ చేసిన మహమ్మద్ శుకూర్, మహమ్మద్ సిరాజుద్దీన్ ను శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కనీజ్ ఫాతిమా, విశ్రాంత ఆచార్యులు ఆచార్య మహమ్మద్ ముస్తఫా, ఘోసియా బేగం, మహమ్మద్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ జూలాజికల్ పార్క్ లో ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

ప్రభాతవార్త సుబేదారి:





హన్మకొండ హంటర్ రోడ్డులో గల కాకతీయ జులాజికల్ పార్క్ లో మంగళవారం రోజు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని బి.మయూరి, ఫారెస్ట్ రేంజ్ అధికారి అధ్యక్షాతన మరియు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఎన్.జీ.ఓ. సహకారంతో ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ అనూజ్ అగర్వాల్ ఐ.ఎఫ్.ఎస్, ఇంఛార్జి జిల్లా అటవీశాఖ అధికారి, హనుమకొండ మరియు జనగాం గారు పాల్గొని, పులులు సంఖ్య అంతరించిపోతుందని వాటినీ సంరక్షి ంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం కోసం విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీలలో గెలుపొందిన మరియు పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శ్రీ కె. కృష్ణమాచారి, ఎఫ్.డి.ఓ, ఫ్లయింగ్ స్క్వాడ్, భద్రాద్రి సర్కిల్ గారు, డాక్టర్ ఆచార్య రవికుమార్ కేర్ అండ్ క్యూర్ ఫౌండర్, నార్కోటిక్స్ గారు, శ్రీ పి వెంకటేశ్వరరావు, ఆల్ ఇండియా ఎల్పిజి గ్యాస్ ఫెడరేషన్ అధ్యక్షులు హనుమకొండ గారు, శ్రీ ఇందారపు నాగేశ్వరరావు గారు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంస్థాగత అధ్యక్షులు, శ్రీ పిట్టల రవిబాబు గారు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, జాయింట్ సెక్రటరీ, మరియు ఔల్స్ సభ్యులు సునీల్ మారపాక పాల్గొని అడవుల క్షేత్ర రక్షణ, అందులో ముఖ్యంగా పులుల యొక్క ప్రాధాన్యత పై మాట్లాడారు. ఈ "సేవ్ టైగెర్స్ సేవ్ నేచర్" ప్రోగ్రాం లో పెద్దపులుల ఛాయాచిత్ర ప్రదర్శన గాలరి విద్యార్థులను ఎంతో ఆకర్శించింది. ఈ సందర్భంగా జూ పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖలో వరంగల్ సి ఇ అక్రమాలు
## టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్

ప్రభాతవార్త సుబేదారి:

ఇరిగేషన్ శాఖ సి ఇ వరంగల్ ఇంచార్జ్ రిటైర్మెంట్ ముందు తనను ఎవరు ఏమీ చేయలేరు అనుకుంటూ శాఖలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా సీనియర్ అసిస్టెంట్ నుండి సూపర్డెంట్ ప్రమోషన్ల విషయం కోర్టులో పెండింగ్లో ఉన్న ,ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న పట్టించుకోకుండా అడ్డదారిలో అనర్హులకు ప్రమోషన్లు ఇవ్వడం వలన అర్హులైన వారు సీనియార్టీ కోల్పోతున్నారు.ఇట్టి విషయమై టీఎన్జీవో యూనియన్ పక్షాన అనేకసార్లు వారికి వినతులు ఇచ్చిన పట్టించుకోకుండా అక్రమ ప్రమోషన్లు,బదిలీలు, కారుణ్య నియామకాలు,డిప్యుటేషన్ లు చేపట్టినట్టు తెలిసినది. కాంట్రాక్ట్ పనులు, రీ ఎస్టిమేషన్లు, టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించిన విషయాల్లో నిధులు గోల్ మాల్ జరిగినట్టు అనేక కథనాలు వెలువడ్డాయి.మిడ్ మానేర్ పనుల అవకతవకలపై విజిలెన్స్ ఎంక్వాయిరీ జరుగుతున్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.ఇట్టి విషయాలపై ఉన్నతాధికారులు స్పందించి ఎంక్వయిరీలకు ఆదేశించాలి.సంబంధిత ఫైల్స్ ని వెంటనే సీజ్ చేసి అక్రమాలకు పాల్పడిన సి ఇ పై తగిన చర్యలు తీసుకోవాలని టీఎన్జీవో యూనియన్ పక్షాన సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాం. త్వరలోనే కేంద్ర సంఘం నాయకత్వంలో ఇట్టి విషయాలపై ప్రభుత్వానికి మరియు ఈ ఎన్ సీ కి ఫిర్యాదు చేస్తామన్నారు

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ ప్రెస్ క్లబ్ కమిటీ వెల్లడి

జూలై 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకోసం ప్రతీ సభ్యుడికి, వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ చేయాలని ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నికల సమయంలో హామీ ఇవ్వటం జరిగింది అని కమిటీ తరుపున ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. అందుకోసం ఎన్నో కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వాటి విధి, విధానాలు పరిశీలించి దాదాపు ఏడాదిగా ఎక్సర్ సైజ్ చేసిన అనంతరం ప్రతీ సభ్యుడికి ప్రతీ ఏడాది రెన్యువల్ అయ్యేవిధంగా ఒక పాలసీని సెలెక్ట్ చేయటం జరిగిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము అని అన్నారు. ఈనెల 31 నుండి ప్రెస్ క్లబ్ ఆవరణలో ప్రతీరోజు 50 మంది సభ్యులకు సమాచారం ఇచ్చి వారి స్వదస్తూరితో ఇన్స్ రెన్స్ ఫారాలు నింపి సంతకం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని నిర్ణయించాం అని అన్నారు. ప్రతీరోజు ఎవరు రావాలనే విషయాన్ని ముందురోజునే 50 మంది సభ్యులకు సమాచారం ఇవ్వటంతో పాటుగా ప్రెస్ క్లబ్ కమిటీ బాధ్యులు దగ్గరుండి వాటిని నింపించి ఇన్సూరెన్స్ పాలసీ అందించేలా ప్లాన్ చేయటం జరిగింది అని అన్నారు. ( డెస్క్ మిత్రుల కోసం ఒక ప్రత్యేక తేదీ ప్రకటిస్తాం )ఇన్సూరెన్స్ వివరాలు. 10,00,000 ( పది లక్షల రూపాయలు ) భీమా ప్రమాదవశాత్తు మరణిస్తే10 లక్షలు. పూర్తి అంగవైకల్యం 10 లక్షలు. పాక్షి క వైకల్యం ( వైకల్యం చెందిన శాతం ప్రకారం ) 10 లక్షలు. ఆక్సిడెంట్ వల్ల హస్పిటల్ లో చేరితే 1 లక్ష రూపాయల వరకు రీఎంబర్స్ మెంట్( హస్పిటల్ బిల్లులు సమర్పించి క్లైమ్ పొందవలెను)(ఒకమారు) హస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాలానికి వారానికి 10,000 ఖర్చుల నిమిత్తం.( అత్యధికంగా 10 వారాలు,లక్ష రూపాయల వరకు )( హస్పిటల్ ఖర్చులు బిల్లులకు అదనంగా )మరియు అదనపు భీమా కుటుంబానికి...అనగా భార్యకు 50 శాతం ( అనగా 5 లక్షలు ) పిల్లలు ఇద్దరికి చెరొక 25 శాతం ( అనగా 2.5 లక్షల చొప్పున ) ఆక్సిడెంటల్ భీమా వర్తించును.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన ఏఎంసీ ఛైర్ఫర్సన్

కాటారం, జూలై 29, ప్రభాతవార్త



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి కార్మికలుకు పలు సూచనలను కాటారం మార్కెట్ కమిటీ ఛైర్ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య చేశారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో గ్రామ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేస్తుండగా ఏఎంసీ ఛైర్ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య పర్యవేక్షించారు. అనంతరం మహిళా కార్మికులతో మాట్లాడుతూ..డ్రైనేజీ కాలువలతో పూడిక తీసిన వెంటనే అవసరం ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించే సమయంలో విష సర్పాలు ఉండే అవకాశం ఉంటుందని కావున జాగ్రత్తలు పాటిస్తూ వాటిని తొలగింపజేయాలని సూచించారు. కార్యక్రమంలో వారితో పాటు కాలనీ వాసులు బండం బాపురెడ్డి, ఆత్మకూరి కుమార్ యాదవ్, పెద్దపల్లి మహేష్, పెనుగొండ బాపు, గంట దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవిలో అతిథి ఉపాధ్యాయినీలకు ఆహ్వానం

కాటారం, జూలై 29, ప్రభాతవార్త

కాటారం కేజీబీవి విద్యాలయంలో ఖాళీగా ఉన్న 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు సాంఘీక శాస్త్రం బోధించుటకు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించుటకు గణితం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కస్తూరిబా ప్రత్యేక అధికారిణీ చల్ల సునీత మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. బిఇడి, టెట్ అర్హత గలవారు సాంఘీక శాస్త్రం బోధించుటకు, కళాశాలలో గణితం బోధించుటకు పీజీలో గణితం పూర్తి చేసిన వారు కేజీబీవిలో ఆయా సర్టిఫికెట్లతో జూలై 31లోపు అప్లై చేసుకోవాలని, ఆతర్వాత వచ్చిన వాటిని పరిశీలించడం కుదరదని తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.




## కే డి సి లో కవితా సంకలనాల ఆవిష్కరణ

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 29 :



స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాలలో సోమవారం నాడు రచయిత డా.ప్రతికంఠం మా లతీలత రెండు కవితా సం కలనాలు, శ్రావణ సంధ్యరాగం, మోన స్పర్శ, లను కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.జి.శ్రీనివాస్ ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాస్ మాట్లాడుతూ,"తమ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకురాలిగా ఉన్న మాలతీలత రాసిన ఈ రచనలు సమకాలీన భావజాలాన్ని ప్రతిబింబిస్తూ, పాఠకులను ఆలోచనలో ముంచెత్తేలా ఉన్నాయి. ఇది కేవలం సాహిత్య కృషి కాదు, జీవనతత్వానికి దర్పణం" అని పేర్కొన్నారు. మరిన్ని రచనలు చేయాలని ప్రోత్సహించారు.అర్థశాస్త్ర విభాగపు అధిపతి డా. రవీందర్, మరియు అధ్యాపకులు డా.వెంకటరమణ మాట్లాడుతూ , తమ డిపార్ట్మెంట్ నుండి ఈ రెండు పుస్తకాలు రావడం అభిలష ణీయం అని పేర్కొన్నారు.ఈ పుస్తకా విష్కరణ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రజనీలత, డా.ఇందిర, అధ్యాపకులు, డా. కవిత డా. డి.వెంకన్న, డా.ఎం.రవికుమార్ డా. భరత్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొని రచయితను అభినందించారు.

## ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు

ఐనవోలు,జులై29,ప్రభాతవార్త

తప్పుడు కాగితాలు సృష్టించి మరణించిన ఓ వ్యక్తి వేలిము ద్రంను ఫోర్జరీ చేసి అతడి భూ మిని కాజేయడానికి ప్రయత్నిం చిన వ్యక్తిపై ఐనవోలు పోలీసు లు కేసు నమోదు చేశారు.ఎ స్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వి వరాల ప్రకారం నందనం గ్రామానికి చెందిన సానం మల్లేశం కొ న్నేళ్ల క్రితం మృతి చెందారు.మృతుడికి గ్రామ పరిధిలో స ర్వేనెంబర్ 86లో ఉన్న భూమి ని అదే గ్రామానికి చెందిన బుర్ర మాధవి అనే వ్యక్తి కొనుగోలు చేశారు.అట్టి భూమిపై కన్నేసిన మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు సానం మల్లేశం మృ తి చెందిన అనంతరం తప్పు డు డాక్యుమెంట్స్ సృష్టించి అ తడి వేలిముద్రను ఫోర్జరీ చేసి తప్పుడు సాక్షాలతో బలవం తంగా సంతకాలు చేయించి అట్టి భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారు.కాగా కోర్టు లో సివిల్ కేసు ఫైల్ చేసి అనం తరం మళ్లీ తనే తన తప్పును ఒప్పుకొని అట్టి సివిల్ కేసును గత సంవత్సరం రాజీ పడ్డారు.ఇదిలా ఉండగా మళ్లీ వేరేచోట తనకు మూడు గుంటల భూ మిని ఇవ్వాలని లేదంటే గతం లో ఆక్రమించే ప్రయత్నం చేసిన భూమిని మళ్లీ కబ్జా చేస్తానని గజ్జల శ్రీరాములు తనను బ్లాక్ మెయిల్ చేస్తూ భయభ్రాంతు లకు గురి చేస్తున్నారని అట్టి భూమి కొనుగోలు దారైన బుర్ర మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేర కు శ్రీరాములపై ఫోర్జరీ 468 ఐ పిసి,420 చీటింగ్ కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వెదురు బొంగు సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

### -మహాముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస రావు

మహాముత్తారం, జూలై 29, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్తగా ఈసంవత్సరం వెదురు బొంగు సాగుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహాముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస రావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి కార్డులో కనీసం 20రోజులు పని చేసి ఉండాలని, కుటుంబంలో ఒక వ్యక్తికి కనీసం 15గుంటల పట్టా లేదా ఆర్ఓఎఫ్ఆర్ పట్టా కలిగియుండినచో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. వారికి 60మొక్కల చొప్పున ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. గుంతలు తీయుట, మొక్కలు నాటుట కొరకు ఉపాధిలో ఉచితం అని అన్నారు. మొక్కలు బ్రతికున్నందుకు రెండు సంవత్సరంలు ఇవ్వబడునని తెలిపారు. కావున దరఖాస్తుతో పాటు రైతాంగికార పత్రము, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఉపాధి కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, గ్రామ పంచాయతీ తీర్మాణాలను సమర్పించాలన్నారు. లేదా మండల కార్యాలయంలో సంప్రదించాలని ఎంపిడిఓ శ్రీనివాస రావు తెలిపారు.

# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

జిల్లాలో ఉత్తమ పిఎంశ్రీ స్కూల్ గా బండారుపల్లి,

టి.జి.మోడల్ స్కూల్ ఎంపిక.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ పి.యం.శ్రీ. తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లాలో ఉత్తమ పి.యం.శ్రీ. స్కూల్ గా ఎంపిక కావడం వలన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కలసి మంగళవారం శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థి, విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ఉందని, ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు. పాఠశాల కోసం విడుదలైన నిధులను విద్యార్థులు చదువులో అతున్నత ప్రతిభ ప్రదర్శించడానికి, సృజనాత్మక పెంపొందించుకోవడానికి ఉపయోగించు కోవాలని కోరారు. పి.యం.శ్రీ. పథకంలో భాగంగా టి.జి. మోడల్ స్కూల్ కి విడులైన నిధులను పాఠశాల అవసరాలకు అత్యుత్తమంగా ఖర్చు చేసి జిల్లాలో ఉత్తమ పాఠశాలగా నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపల్ కి, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉండడం వల్ల విద్యాశాఖకి అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని, ఇది మనలాంటి వెనుకబడిన ప్రాంతాలలో విద్యా అబివృద్ధికి, విద్యార్థులకి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పి.యం.శ్రీ.పథకంలో భాగంగా పాఠశాలకు మంజూరు అయిన సంగీత పరికరాలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలసి విద్యార్థులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగారం దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ అర్షం రాజు, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి నిర్వహించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ హాస్టళ్లను సందర్శిస్తున్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో బోర్ల మంజూరు అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మించాలని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా, రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. డి ఎస్ పి కిషోర్ కుమార్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జొన్న రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా, డెంగ్యూ నియంత్రణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఫ్రై డే డ్రై డే పక్కగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు వైద్యాధికారులు అందిస్తున్న సేవలు, ఏ విధంగా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు.





అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అవుట్ పేషంట్ వైద్య సేవలకు రోజుకు ఎంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, డ్రగ్స్ స్టోర్ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మానవ వనరుల కొరత ఏమైనా ఉన్నాయా అని డాక్టర్ ను అడిగి తెలుసుకోగా, వారుల్యాబ్ టెక్నీషియన్ ఖాళీగా ఉందని తెలిపారు. త్వరలోనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత ఆయుష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాషా, పి హెచ్ ఎన్ శోభ, హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి, ఫార్మసి ఆఫీసర్ రాజమణి, స్టాఫ్ నర్స్ మునెమ్మ, రజిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బిటిఎం పోస్టుకు దరఖాస్తులు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా ఏటూరునాగారం పరిధిలో ఏర్పడిన బ్లాక్ టెక్నాలజీ మేనేజర్( బిటిఎం) పోస్టుని భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు అర్హతలు ఎం.ఎస్.సి అగ్రికల్చర్ కలిగి ఉండి ఇతర శాఖల్లో 2 రెండు సంవత్సరాలుగా విధులు నిర్వర్తించిన ధ్రువీకరణ పత్రం లేదా బిఎస్సి అగ్రికల్చర్ కలిగిన అభ్యర్థులు 5 సంవత్సరాలు ఇతర శాఖలో విధులు నిర్వర్తించిన సామర్థం కలిగిన ధ్రువీకరణ పత్రం జతపరిచి దరఖాస్తు చేసుకోవాలనితెలిపారు. ఈ జిల్లాలోని అభ్యర్థులకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలోని బీఎస్సీ అగ్రికల్చర్, ఎం.ఎస్.సి అగ్రికల్చర్ విద్యా అర్హతలు కలిగిన అభ్యర్థులు 8 ఆగస్టు 2025 లోగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో బిటిఎం పోస్టు ఏటూరునాగారం కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఓ ప్రకటనలో కోరారు.

## సిఎస్సి హెల్త్ కేర్ లో ఉద్యోగ అవకాశాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లాలోని సి.ఎస్.సి. హెల్త్ కేర్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్టు జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి తుల.రవి తెలిపారు. ఈ దిగువ పేర్కొన్న కంపెనీలో ఉద్యోగావకాశాలు ఉన్నాయని, వాటికి తగిన విద్యార్హతలు, నెలసరి జీతభత్యాలు, ఉద్యోగం చేసే ప్రదేశానికి సంబంధించిన వివరాలు ఎంప్లాయ్మెంట్ అధికారి తుల.రవి తెలిపారు. 1) సిఎస్సి హెల్త్ కేర్ లో ఫ్లెబోటమిస్ట్, నర్సులు, పారామెడికల్ సిబ్బంది విభాగంలో 50 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వీటికి విద్యార్హతులుగా ఎం.ఎల్.టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్), డి ఎం ఎల్ టి (డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), బీఎస్సీ (ఎం ఎల్ టి), మల్టీపర్పస్ హెల్త్ వర్కర్), జిఎన్ఎం (జనరల్ నర్సింగ్ మిడ్వైఫరీ), బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసిన పురుషులు, మహిళలు అర్హులే. ఈ కొలువులకు వయోపరిమితి లేదు. ఈ కొలువులకు ఎంపికైన వారికి 12,500/ నుంచి రూ. 20,000/ వరకూ జీతం అందించబడుతుంది. మీరు ములుగు జిల్లాలో పనిచేయవలసి ఉంటుంది. ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువకులు, యువతులకు ఈ కంపెనీల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించ బడుతున్నాయని, అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో 2 ఆగస్టు 2025 ఉదయం 11 గంటలకు ములుగు సంక్షేమ భవనంలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి తుల రవి కోరారు.

## అమరవాది బాలసాహిత్య పురస్కారం గ్రహీత కు ఆత్మీయ సన్మానం

ప్రభాత వార్త వాజేడు



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకుడు, రచయిత, డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు ఇటీవల అమరవాది బాల సాహితీ పురస్కారం పొందిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రధాన ఆచార్యుడు కె. విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సన్మాన సభలో.. శ్రీనివాసరాజు సాహితీ కృషిని, కళాశాలకు చేస్తున్న సేవలను అభినందిస్తూ.. మారుమూల ప్రాంతంలో ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకొని.. అటు ఉద్యోగరీత్యా ఇటు రచయితగా.. ఉన్నత శిఖరాలు చేరుకోవడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మార్గదర్శకం మాత్రమే కాక కళాశాలకు గర్వకారణం అని అన్నారు, ఈ సభలో ఉపన్యాసకులు శ్రీనయ్య, అవంతి, నర్సింగరావు, ఆదిలక్ష్మి ్మ కె.రాజు, బి. రాజు, కుమారస్వామి, రాజ్ కుమార్, కాంతయ్య, కృష్ణవేణి, వెంకట రామకృష్ణ, సోమేష్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊరట్టం వాగుకు...కరకట్ట, గోడ నిర్మాణం

**రోడ్డును పరశీలించిన ఎం ఐ అధి కారుల బృందం,**
**రూ 3,,38 కోట్లతో ప్రతిపాదన లు పంపిన అధికారులు,**
**ఎడమవైపు 350 అడుగులు గోడ,, ,**
**మిగతాది కరకట్ట**
**జాతర పనులకు కలిగిన మహర్దశ,**
**మంత్రి సీతక్క ప్రత్రేక దృష్టితోనె అని గ్రామస్తులు హర్షం,,**

**మేడారం ప్రభాతవార్త జూలై 29** మేడారం జాతర పనులలో బాగంగా పక్కనె గల ఊరట్టం గ్రామానికి వరద ముంపు లేకుండా పనులుచేస్తున్నారు, గడసిన కొంతకాలంగా తూముల వాగుపొంగడంతో వరదంతా రోడ్డును ముంచు తుంది, గ్రామస్తులు భయటకు వెల్లలేకుండా ఉంటుంది. ఈవిషయాన్ని మంత్రి సీతక్క మేడారం వచ్చిన సందర్భంగా చెప్పారు. ఎం ఐ ఉన్నతాది కారులతో మాట్లాడారు. అధికారుల బృందం ఊరట్టాన్ని సందర్సించి గ్రామస్తులతో కలసి కన్నెపెల్లి వెల్లె అర్చీగేటు వద్దకు పరశీలించారు. తూముల వాగుకు కుడివైపున కరకట్ట నిర్మిస్తున్నమన్నారు. అంతెకాకుండా రోడ్డుకు వాగువైపున 350 మీటర్లు గోడను నిర్మించుతున్నట్లు తెలిపారు ఎస్టిమేషన్ కొలతల ప్రకారంగా పనులు చేపట్టెందుకు సిద్దం చేశామని ఎం ఐ,, ఈ ఈ తెలిపారు, డి ఈ ,, ఏ ఈ లతో చర్చించి మ్యాపు ద్వార పరశీలించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పనులకు గాను రూ 3,,38 కోట్లనిధులు కావలసి ఉందన్నారు. ప్రతిపాదనలు సిద్దంచేసి నిధులు మంచురికి ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు.



నిధులు మంజురి గానె పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈవిషయం మంత్రి సీతక్క దృష్టికి తీసుకెల్లగా సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. జాతర పనులలో బాగాంగా నిధులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈకార్య క్రమంలో ఎం ఐ అధికారుల బృందం, ఊరట్టం గ్రామస్తులు ఉన్నారు. ఈ పనులు పూర్తయితె రెండు విధాలుగా ఉపయేగం ఉంటుందని తెలిపారు. రోడ్డుపై వరదపడకుండా ఉంటుంది. పోలాలు కూడ మునుగకుండా ఉంటుంది. రైతులు వాగువలన పంటనష్టపోయేది. ఈక్రమంలో పంటనష్టం కాకుండా కాపాడినట్లవుతుంది. మ్రితిసీతక్క ప్రత్యేక దృష్టితోనే సాద్యం అయిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చాలా సంవత్సరాలు వాగు ఊరుచుట్టు కమ్మేసి ముంచేది, ఈపనులు పూర్తయితె ఊరుకు కష్టాలు తప్పుతాయని తెలిపారు.

# నెల వారి నేర సమీక్షలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,*

ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా ఎస్పీ డా.శబరిష్. పి,ఐపిఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు.ముఖ్యంగా కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని,అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు.యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, ప్రొబేషనరీ ఎస్ఐ లు, ఐటీ కోర్ టీం,డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

## పిఏసిఎస్ గోడౌన్ ఆకస్మిక తనిఖీ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పురుగు మందులు రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతిరోజు స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ వారికి తెలపాలని, రిజిస్టర్ లు సక్రమంగా పాటించాలని సూచించారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ



పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు నానో యూరియా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం శైలజ, ఏఈఓ లు సుకుమార్, మహిపవన్, పిఏసిఎస్ సీఈఓ శంకరయ్య, రమేష్, రైతులు రజినీకర్, సురేష్ తదితరులు ఉన్నారు.






# చుంచుపల్లిలో వైద్య పరీక్షలు

*మంగపేట జూలై 28 , ప్రభాత వార్త.*



మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధికి సంబంధించి 100 రోజుల టిబి ముక్తభారత్ ప్రోగ్రాంలో భాగంగా క్షయ వ్యాధి లక్షణాలు వారం రోజులకు మించిన దగ్గు తో తెమడ, దమ్ము ,జ్వరం ఉన్నవారికి 35 మందికి తెమడ పరీక్షలను నిర్వహించడం జరిగింది అదేవిధంగా వారిని ఏటూర్ నాగారం హాస్పటల్ కు చాతి ఎక్సరే కోసము 15 మందిని తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్య క్రమంలో డాక్టర్ యమున, పద్మా , భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప ఆలయంలో ఉత్తరా నక్షత్రపూ విశేష పూజలందుకున్న మణికంఠుడు



**ప్రభాత వార్త ఏటూర్ నాగారం జులై 29:** మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం( ఉత్తరా నక్షత్ర) పర్వదిన మహోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ స్వామివారికి ఉదయం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్త జన సమూహము శరణు ఘోషల నడుమ పాలు పెరుగు తేనె నెయ్యి చక్కెర పంచామృతాలు మరియు విభూతి గంధం బుక్కా గులాలు కుంకుమ పన్నీర్, పల పుష్పాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పడి వెలిగించి స్వామి వారి దివ్య దర్శనమును పొంది భక్తులు పారవశ్యానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం శరణు ఘోషలతో, స్వామి వారి భజన కీర్తనలతో మారుమొగింది. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్ మాట్లాడుతూ ఆలయ ప్రారంభం నుండి ప్రతి బుధవారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు మరియు సాయంత్రం భజన కార్యక్రమం అనంతరం భక్తుల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతలు, అయ్యప్ప భక్తులు సహాయ సహకారాలు అందించి ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశలో,ధార్మిక కార్యక్రమాలు చేపట్టేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ గురు స్వామి ,అజ్మీర సమ్మయ్య గురు స్వామి,వంగరి గోపి గురు స్వామి, కు నూరు రవి, బచ్చు సతీష్ కుమార్, చంద్రమోహన్ ఆదినారాయణ ,నాగరాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 31న స్పాట్ అడ్మిషన్

*ప్రభాతవార్త నకిరేకల్ జూలై 29*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు నకిరేకల్ ఎస్ఎల్ బి సి నందు 2025 26 విద్యా సంవత్సరానికి సిఇసి మొదటి సంవత్సరానికి పరిమిత కాళీ సీట్లు భర్తీకై జులై 31 స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జే, శోభారాణి తెలిపారు, విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి అయ్యాక అదే రోజు సాయంత్రం ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు, విద్యార్థులతో సర్టిఫికెట్లతో ఉదయం9 గంటల నుండి రెండు గంటల వరకు సర్టిఫిగరు పరిశీలిస్తారు, కావున కళాశాలకు హాజరుకావాలని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

## మానవ అక్రమ రవాణాను వ్యతిరేకిస్తూ పోస్టర్ ఆవిష్కరన

భూపాలపల్లి, జూలై 29, ప్రభాతవార్త



జులై 15 నుండి ఈనెల 30 వరకు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవల సందర్భంగా మంగళవారం భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ తో ప్రపంచ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ చేసి మానవ అక్రమ రవాణా అనేది అమానుష్యం దాన్ని అరికట్టాడంలో ప్రతి ఒక్కరూ ప్రధమ బాధ్యత తీసుకోవాలని కోరారు. చిన్న పిల్లల, 18 సంవత్సరాల లోపు బాల బాలికల అపహరణను వ్యతిరేకిస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలో పలుచోట్ల అవేర్నెస్ కార్యక్రమాలు, ర్యాలీలు చెయ్యనున్నట్లు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో డిస్టిక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల తెలిపారు.

## కార్మికులకు పెండింగ్ ప్రమోషన్లు

భూపాలపల్లి, జూలై 29, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఐదవగనిలో పెండింగ్లో ఉన్న ప్రమోషన్ ఆర్డర్ కాపీలను మంగళవారం ఆగని యాక్టింగ్ మేనేజర్ ఆర్ చంద్రశేఖర రావు అందజేశారు. గని ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రమోషన్ ఆర్డర్ కాపీలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ ఎలిగేటి సందీప్ కుమార్ గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాల్ కట్టర్, సపోర్ట్ మెన్, గ్రామర్ , లైన్మెన్, ఆలర్ డ్రైవర్ తదితర కేటగిరిలో చెందిన ప్రమోషన్ కాపీలను కార్మికులకు అందజేశారు.

## పారదర్శకంగా ప్రమోషన్ల పంపిణీ

భూపాలపల్లి, జూలై 29, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో టెండల్ సూపర్వైజర్ పోస్టుల భర్తీ పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది అని అధికార ప్రతినిధి కావూరి మారుతి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ కం మెరిట్ ప్రాతిపదికన అసెస్మెంట్ రిపోర్ట్ ప్రకారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే వన్ సిక్స్ గనులలో టెండల్ సూపర్వైజర్ పోస్టుల భర్తీ చేశామన్నారు. పోస్టుల భర్తీ విషయంలో ఎటువంటి అనుమానాలు వచ్చినా యాజమాన్యం దృష్టికి గని కార్మికులు తీసుకురావాలని కోరారు.

## ప్రభుత్వ ప్లీడర్ బొట్ల సుధాకర్ కి ఘన సన్మానం



**రేగొండ జూలై 29 ప్రభాతవార్త :** స్వయం కృషితో న్యాయ విద్యను అభ్యసించి భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లీడరు గా నియమకమైన బోట్ల సుధాకర్ ను మంగళవారం ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. శ్మి చైర్మన్ విజ్జన్ రావు మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి న్యాయవాదిగా అంకుటిత దీక్షతో సేవలందించే ప్రభుత్వ ప్లీడర్ స్థాయికి చేరుకోవడం ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెం ఉమేశ్ గౌడ్, కాంగ్రెస్ రేగొండ టౌన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు మైస భిక్షపతి, కటకం సంపత్, ముద్దమల్ల రఘు, మేకల భిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, గండి తిరుపతి, ఎండీ తాజొద్దీన్, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో అధ్వానంగా మరుగుదొడ్లు

**శిలాఫలకం వేసి 2 సంవత్సరాలు గడిచిన ప్రారంభం కానీ మోడల్ పాఠశాల సిసి రోడ్డు పనులు వసతి గృహాల్లో ఇబ్బందులు పడుతున్నా స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మండలంలోని ఎం జె పి, కస్తూర్బా, మోడల్ పాఠశాలలను పరిశీలన**



గణపురం జూలై 29 ప్రభాతవార్త గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో మరుగుదొడ్లు అధ్వానంగా మారాయని, పాఠశాల వెళ్లే మార్గం సిసి రోడ్డు శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు నిర్మాణ పనులను చేపట్టడం ప్రారంభించలేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ జ్యోతిబాపూలే, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల బీసీ బాలికల వసతిగృహం కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారు సందర్శించారు. మొదట గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు మధ్యాహ్న భోజన నాణ్యతను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్యలడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బీసీ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య భోజనం మెనూ వివరాలను గండ్ర దంపతులు ఆరతీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మధ్యాహ్న భోజనం సరిగా లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లు పనిచేయక పోవడంతో ముఖ్యంగా 200 మందికి పైగా ఉన్న విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించు కోవడం లేదని విమర్శించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ఒకే చోట రెండు శిలాఫలకాలు వేసిన స్థానిక ఎమ్మెల్యే కనీసం పాఠశాలలో మోలిక వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. బాలుర మరుగుదొడ్లకు కనీసం తలుపులు కూడా లేవని విద్యార్థిని విద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలోనే ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. గత వారం తమ పార్టీ నాయకులు మోడల్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల పరిస్థితి పై ఆరా తీశారని స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదని దీంతో తామే మోడల్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎంతో అధ్వానంగా ఉన్నాయని పేద విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పాఠశాలల కాంప్లెక్స్ కు వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించు కోలేదని అన్నారు. రోడ్డుకు శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభించ లేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మోడల్ పాఠశాల మరుగుదొడ్లపై స్పందించకపోతే జీఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తామే మరమ్మతులు చేపడతామని గండ్ర దంపతులు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపురం ఆస్పత్రిని 24 గంటల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని అదనంగా వైద్యులను సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పీ ఏసిఎస్ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య కర్కపల్లి మాజీ సర్పంచి పెంచాల రవీందర్, మాజీ ఎంపీటీసీ మండల అశోక్ రెడ్డి కొండాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం ఓధాకర్ రామంచ భద్రయ్య, ఆకుల తిరుపతి,శ్రీపెల్లి రామణాచారి, పాసికంటి రామకృష్ణ చాడా క్రిష్ణ స్వామి, హఫీజ్ , మంగ రాజు పాల్గొన్నారు.

## సింగరేణి సి ఎం డి బలరాం జన్మదిన వేడుకలు.

భూపాలపల్లి, జూలై 29, ప్రభాతవార్త



సింగరేణి సి!!ఎండి బలరాం (ఐఆర్ఎస్ ) జన్మదినం సందర్భంగా భూపాలపల్లిలోని స్థానిక సుభాష్ కాలనీలో అమృత వర్షిని అక్షర స్వచ్ఛంద సంస్థ వృద్ధాశ్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో బలరాం( ఐఆర్ఎస్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పరామర్శించి వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. తర్వాత జన్మదిన వేడుకల కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి గౌరవ చైర్మన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అదేవిధంగా వృద్ధులకు స్వయంగా గౌరవ జీఎం అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించి, స్వయం గా వడ్డించడం జరిగింది. మరియు వారికి ఎస్ టి అసోసియేషన్ నాయకుడు భూక్యా మోహన్ బహుకరించిన టవళ్లను అందజేయడం జరిగింది. జీఎం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసో సియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా చేపట్టడం చాలా అభినంద నీయమని, అందులో ఈ వృద్ధాశ్రమాన్ని ఎంచుకోవడం చాలా సంతోష దాయకమని కొనియాడారు. గౌరవ చైర్మన్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాక సింగరేణి వ్యాప్తంగా ఈ రోజుతో విజయవంతంగా 20వేల మొక్కలు నాటి మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వ గురు వరల్డ్ రికార్డు లో చోటు దక్కించుకోవడం చాలా గొప్ప విషయం అని వారు కొనియాడారు, మరియు వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఎన్నో జరుపుకోవాలని, సింగరేణి నీ హరిత సింగరేణి మార్చడంలో, మరియు తెలంగాణను చిట్టడువులను సృష్టించడంలో ఆయన ముందు వరసలు నిరచాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.శ్యాంసుందర్ కేటీకే ఓసీటు ప్రాజెక్ట్ ఆఫీసర్, కావూరి మారుతి ఏరియా పర్సనల్ మేనేజర్, ఎస్సీ అసోసియేషన్ నాయకులు ఎంవి రావు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ , జనగాం రాయమల్లు వర్కింగ్ ప్రెసిడెంట్, మండల శ్రీనివాస్ దాసరపు సంజీవరావు బ్రాంచ్ కార్యదర్శి, ఎస్టి నాయకులు భూక్య మోహన్ అద్యక్షులు , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం..

గణపురం జూలై 29 ప్రభాతవార్త

ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మంగళవారం గణపురం మండలం చెల్పూర్ ప్రభుత్వ పాఠశాల లో పీఎం శ్రీ బెస్ట్ స్కూల్ లో భాగంగా రూ.15 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు జిల్లా విద్యాశాఖాధి కారి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి శంకు స్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత పదేళ్ల అధికారంలో ఉన్నవారు ఒక్కటంటే ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా నింపలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొంతకాలంలోనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం చిన్నారులకు ఎమ్మెల్యే జీఎస్సార్ అక్షరాభ్యాసం చేయిస్తూ ఉపాధ్యాయుడిలా మారి సందడి చేశారు. చిన్నారులకు ఎమ్మెల్యే పలకలు, నోటు బుక్స్, పెన్సిల్స్, బలపాలు, చాక్లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి రాజేందర్, తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవం



*నర్మెట, జూలై 29 ప్రభాతవార్త :*

హనుమంతపురంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో గత మూడు రోజులుగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టపనోత్సవాలను గౌడ కులస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గర్భగుడిలో విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎల్లమ్మకు పట్నాలు అమ్మవారికి బోనాలు, మొక్కుల చెల్లింపులు వనభోజనాలతో మంగళవారం ఉత్సవాలు ముగిశాయి. పుట్టమన్నుతో పట్నాలకు ఎదురుగా ఏర్పాటు చేసిన విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు వారి బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



*బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :*

ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని మండల విధ్యశాఖ అధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో లిమ్రాగార్డెన్‌లో మంగళవారం పోచన్నపేట ప్రధానోపాధ్యాయులు డివిఎల్ఎన్ మూర్తి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత విలక్షణంగా తన పుట్టిన ఊరిలోనే విద్యను అభ్యసించి, అదే ఊరిలో ఉపాధ్యాయుడిగా సేవచేసి, అదే ఊరిలో పదవీ విరమణ పొందడం ఆయన జీవితంలోని అసాధ్యమైన సాధనగా చెప్పవచ్చునని, అందుకే ఆయన జీవితం ఆదర్శంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలమణి, పాఠశాల ఉపాధ్యాయుల ఝాన్సీ, రత్నాదేవి, సంధ్యా రాణి, గిరీష్, స్పందన, మంజుల, అంజయ్య, బాల్‌రెడ్డి, యాదగిరి, రాజకుమార్, శశిధర్‌రాజు, శిరీష, కరుణాకర్, నాగేశ్వర్, వివేక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతిని త్వరగా పూర్తి చేయాలి



*దుగ్గొండి, జులై 29, ప్రభాతవార్త*

భూభారతిని పూర్తి పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి అన్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా చేయాలన్నారు. రైతులు భూభారతిలో దరఖాస్తు చేసుకున్న సమస్యలను ఆగస్టు 10 లోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. మధ్యాహ్నభోజనాన్ని రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం పౌష్టికారం అందివ్వాలన్నారు. పాఠశాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, సునిత, నవ్య రాజేందర్, శరత్‌కుమార్, రాజ్‌కుమార్, మురళి, రంజిత్, సమత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్పస్వామి మహాదివ్యపడిపూజ

### -ఉత్తర నక్షత్రం సందర్భంగా అభిషేకాలు



*నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి మహాదివ్యపడిపూజ మంగళవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర జాతకంతో జన్మించిన నేపథ్యంలో ప్రతి నెల వచ్చే ఉత్తర నక్షత్ర గడియాలు వస్తున్న తరుణంలో నర్సంపేట శ్రీధర్మశాస్త్ర దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఐదు నెలలుగా ప్రత్యేక పడిపూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్ ఆధ్వర్యంలో దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. ఉదయం గర్భగుడిలో సుప్రబాతంతో మొదలై హోమ కార్యక్రమం ప్రత్యేక పూజలు, అభిషేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దావాలయ ట్రస్టు ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్‌గుప్తా, దోమకుంట్ల నందయ్య, గురుస్వామి, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, భూపతి లక్ష్మీనారాయణ, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, దొడ్డ వేణు, అనంతుల రాంనారాయణ, మల్యాల రాజు, మల్యాల ప్రవీణ్, భీరం నాగిరెడ్డి, రాంచందర్, కర్ణాకర్, మండల వీరస్వామిగౌడ్, బాదం అనిల్, శ్రీనివాస్, శ్రీరాం కిరణ్, గురుస్వాములు సంజీవరావు, బొట్ల నాగరాజు, యాదగిరి అనిల్, ఆలయ గుమస్తా దేశి రాము, అర్చకులు ఫ్రాన్స్ శివాంకిత్, ఆనంద్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌పై అక్రమ కట్టడాలు కూల్చివేత



*నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రదాన రోడ్డును ఆనుకొని ఉన్న ఫుట్‌పాత్‌పై కమీషనర్ కాట భాస్కర్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. పట్టణంలోని అంగడి రోడ్డు నుండి వరంగల్ రోడ్డు వరకు ఫుట్‌పాత్‌పై ఉన్న పాన్‌షాపులు, తోపుడుబండ్లకు నిర్మించిన నేమ్‌బోర్డు, ఇతర నిర్మాణాలను కూల్చి వేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆనుకొని వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు ఉంటాయని దీని వల్ల పాదాచారులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతందనారు. పట్టణంలో ఉన్న ప్రధాన రహదారులను ఆనుకొని ఉన్న ఫుట్‌పాత్‌లపై ఎలాంటి నిర్మాణాలు ఆక్రమణలు చేపట్టకూడదన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ సిబ్బంది, ట్రాన్స్‌కో, పోలిస్ సిబ్బంది ఉన్నారు.

**-నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు సరికావు...ఎర్ర రాజశేఖర్...**

ముందస్తు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఫుట్‌పాత్‌లపై ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను తొలగించడం సరికాదని స్వచ్ఛంద సేవకుడు వనప్రేమి అవార్డు గహిత ఎర్రబోయిన రాజశేఖర్ విమర్శించారు. మున్సిపల్ అధికారులు చేపట్టిన కార్యక్రమం మంచిదే అయినా ఎలాంటి సమాచారం లేకుండా జెసిబితో కూల్చి వేయడం సరికాదని అదేవిధంగా రోడ్డుపై వేసిన మిషన్ భగీరథ పైపులను ద్వంసం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఎలాంటి నోటిసులు ఇవ్వకుండా కూల్చివేయడంపై వ్యాపార వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## భక్తి శ్రద్దలతో నాగుల పంచమి వేడుకలు

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*



నాగుల పంచమి వేడుకలు మంగళవారం భక్తి శ్రద్దలతో జరిగాయి. మండల కేంద్రం చెన్నారావుపేటలోని ఆలయాల, పుట్టల వద్ద మహిళలు పూజలు చేసి పాలు పోశారు. నాగదోశాలు లేకుండా చల్లంగా చూడాలంటూ వారు వేడుకున్నారు. శ్రావణమాసం ప్రారంభమైన నేపథ్యంలోనే మహిళలంతా ఆలయాల వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## కాటారంలో జోరుగా ఇసుక మాఫియా..!

### -అధికార నాయకుల అండదండలతో ఇసుక స్మగ్లింగ్..

### -బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్

*కాటారం, జూలై 29, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటీ మినిష్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సొంత మండలమైన కాటారంలో ఇసుక మాఫియా రాజ్యమేలు తున్నదని కాటారం బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక డంపులున్నాయనే సమాచారంతో క్షేత్రస్థాయిలో వెళ్లి మాట్లాడారు. మంత్రి ఇలాఖా అయిన కాటారం మండలంలోని విలాసాగర్ మానేరు సాక్షి గా యథేచ్ఛగా సాగుతుందని, దీనికి నిలువెత్తు సాక్ష్యాలే ఈ ఇసుక డంపులని పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్ల ద్వారా డంపులు కొట్టి వరంగల్, హైదరాబాద్‌లాంటి పట్టణాలకు లారీల ద్వారా జీరో ఇసుకను తరలించి అమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ ఇసుక దందా వ్యవహారం అధికార పార్టీ నాయకుల అండదండలతోనే నడుస్తున్నదని, త్వరలోనే అన్ని ఆధారాలతో నిరూపిస్తామని స్పష్టం చేశారు. ఇంతలా బహిరంగంగా ఇసుక డంపులు దర్శనమిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీన్ని బట్టి సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నట్లుగా అర్థమవుతున్నదని రామిళ్ల కిరణ్ ఆరోపించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఉప్పు సంతోష్, మానేం రాజబాబు పాల్గొన్నారు.

## ప్రయాణం ప్రాణ సంకటం...

*-ప్రమాదకరంగా నల్లవాగు వంతెన.. -ఆదమరిస్తే అంతే సంగతులు...*

*-శిథిలావస్థలో నల్ల వాగు వంతెన.. -పునరుద్ధరించాలని వేడుకోలు..*

*కాళేశ్వరం, జులై 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో సోమవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం నుండి మద్దులపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో నల్ల వాగు వంతెన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడింది. దీంతో ఏర్పడిన గుంతలలో నీరు నిలవడంతో వచ్చి పోయే వాహనదారులు భయాందోళనకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. వంతెనకు రెండు వైపులా ఫిల్లర్స్ విరిగి పోయి ఉండడంతో వంతెన ఎప్పుడు కుంగిపోతుందోనని ప్రజలు, వాహనదారులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని వెళ్లవలసి వస్తుందని వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే నల్లవాగు వంతెనను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆఖరి గౌరవానికి దారేది..?

### -వైకుంఠదామంలో వసతుల్లేక ఇబ్బందులు

### -కనీసం నీటి సౌకర్యం లేని దుస్థితి

*చిన్నగూడూరు,జూలై29,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాల్లో నిర్మించిన వైకుంఠ దామాలు నిరుపయోగంగా మారుతున్నాయి. చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఆకేరు వాగు సమీపంలో నిర్మించిన స్మశానవాటికకు గ్రహణం పట్టింది. గతంలో వచ్చిన భారీ వరదలకు స్మశాన వాటిక ప్రదేశం అంతా కొట్టుకపోయింది. స్మశాన వాటికకు వెళ్లే దారి వరదలకు కొట్టుకపోవడంతో అప్పటి నుండి నడవడానికి దారి లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో నీటి సౌకర్యం లేకపోవడంతో వాటర్‌ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేసే స్థితిలో లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో సరైన దారి లేకపోవడం, స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు మొలవడంతో చెరువులు, ఖాళీ ప్రదేశాల్లో దాహన సంస్కారాలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని నిదులు మంజూరు చేసి నిరుపయోగంగా ఉన్న స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రథమ ధ్యేయం

**- వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష**

**- ఫర్టిలైజర్ షాపుల తనిఖీ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యాధికారుల మీద ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం లింగాల గణపురం మండలంలో కలెక్టర్‌పలు ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా పీహెచ్సీ ని సందర్శించి అటెండెన్స్ తదితర రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించి సీజనల్ వ్యాధుల మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాపిడ్ ఫీవర్ సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో చిన్న పిల్లలకు సంబందించిన మరింత అలర్ట్‌గా ఉండాలన్నారు. ప్రతీ పేషేంట్‌కి ముందస్తుగా పరీక్షలు తప్పకుండ చేయాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య పరీక్షలు జరగలన్నారు. ఫీవర్ సర్వే గురించి అక్కడి సిబ్బందిని అడిగి టీ-హబ్ కి వెళ్లే ప్రతి శాంపుల్‌కి సంబంధించి రికార్డు మైంటైన్ చేయాలని సూచించారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ గురించి అడిగి తెలుసుకొని ఎక్స్ రే పరీక్షలు పెంచాలని సూచించారు. డెలివరీస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అయ్యేవిధంగా చూడాలని అక్కడ సిబ్బందికి సూచించారు. అలాగే సాధారణ ప్రసవాలు పెంచాలని సూచించారు. క్లిష్టతరమైన డెలివరీలను ఎంసీహెచ్ సెంటర్‌కి రెఫర్ చేయాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ లింగాలఘనపూర్ గైర్హాజరును తీవ్రంగా పరిగణించి శోకాజ్ నోటీసు ఇవ్వాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. రోగుల ఆరోగ్యమే కాకుండా తమ ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం జీడికల్ హైస్కూల్‌ని సందర్శించి టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. క్లాస్ ఎలా అవుతున్నాయి, సిలబస్ ఎక్కడి వరకు వచ్చిందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్లు టంగ్ (నీలి నాలిక వ్యాక్సినేషన్ )వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పది రోజుల పాటుసాగే ఈ కార్యక్రమంలో 1,68,700 గొర్రెలకు టీకా వేయనున్నట్లు తెలిపారు. షీప్ సొసైటీకి కావలిసిన కనీస అవసరాలను తీరుస్తామన్నారు. చివరగా జనగామలోని ఆగ్రోస్ 3 ఫర్టిలైజర్‌షాప్‌ను సందర్శించి స్టాక్ రిజిస్టర్ అమ్మకాల రిజిస్టర్ను పరిశీలించారు. ఎంత యూరియా నిల్వలు ఉన్నాయి, ఎంత అమ్మారు ఇప్పటివరకు ఎంత అమ్మారు అని షాప్ యాజమానిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూరియా అమ్మకం వివరాలు పక్కగా ఉండాలని, రైతు ఫోన్‌నెంబర్‌తో సహా అంత సమాచారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, విద్యా, అలాగే పశు వైద్య అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం దేవరుప్పుల మండ లంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమికవైద్య ఆరోగ్య కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తనిఖీచేసి వనమహోత్స వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కేజీబీవీ స్కూల్‌ని సందర్శించి వంటశాలను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. ఫుడ్ కమిటీ విద్యార్థినిలతో మాట్లాడారు. మెనూ పాటిస్తున్నారా, భోజనం నాణ్యతగా ఉన్నదా, విద్యార్థినిలు అందరూ హాజరవుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో సిబ్బంది హాజరును పరిశీలించారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. విద్యార్థినిల గదులను పరిశీలిస్తూ సమస్యలను గ్రహించి అదనపు గదుల నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. భవనాన్ని పరిశీలిస్తూ ఇంజనీరింగ్ అధికారులను మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలిస్తూ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఓపి నమోదు పై దృష్టి పెట్టాలన్నారు. వార్డులను పరిశీలిస్తూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి మందుల స్టాక్ వివరాలను అడిగి



తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన పరచాలన్నారు. అధికారులతో చేయూత పెన్షన్స్ కార్యక్రమంలో పాల్గొని, వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఉద్యాన శాఖ అధికారి బి.శ్రీధర్ రావు, కెజిబివి ప్రత్యేక అధికారి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గోసియాబేగం, ఎంపీడిఒ, పి. హెచ్. సి. డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లను మంజూరు చేయాలి

*బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా వికలాంగుల పెన్షన్ 6వేలకు పెంచాలని వృద్ధులు, వితంతులు ఒంటరి మహిళా, బీడీ, గీత, నేతకార్మికులు, డయాలసిస్ సిస్ రోగులకు 4వేలు పెన్షన్ పెంచాలని, కండరాల క్షీణత కలిగిన వారికి 15వేలు పెంచాలని, వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల జనగామ జిల్లా సన్నాహాక సదస్సుకు ఎంఆర్పిఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు బచ్చన్నపేట మండలంనుండి ఎంఎస్పి మండల ఇంచార్జి పాకాల కుమారస్వామి మాదిగ, ఎంఆర్పిఎస్ బచ్చన్నపేట మండల కో ఇంచార్జ్ ఆల్వాల విజయ్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలను తరలించారు. ఇప్పుడు ఉన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు పెన్షన్లు పెంపుకొరకు హామీలు ఇవ్వడం జరిగిందని, గత 19నెలల నుండి నిర్లక్ష్యం చేస్తూ నూతన పెన్షన్లు, పెన్షన్లు పెంచిన దాఖలాలు లేవు అన్నారు. ప్రభుత్వం పెద్దమనసు పెట్టి పెన్షన్లు పెంచి నూతన



పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఇవ్వని యెడల మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉద్యమాలు చెప్పాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల నల్ల అంజయ్య, ఆల్వాల రాజు మాదిగ, చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ, కొమ్ము శ్రీకాంత్, సాయి, వంశీ, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గుర్తింపు

*తరిగొప్పుల, జూలై 29 ప్రభాతవార్త :*

గోవా రాష్ట్రములోని గౌరవాడ్లో కలగూట్ పట్టణంలో జరిగిన డ్రీమ్స్ అచ్చీవ్మెంట్స్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలోని మాన్సింగ్ తండాకు చెందిన లకావత్ సమ్మయ్య ఎన్నికై అవార్డు అందుకున్నారు. ఈయన రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు జనగామ జిల్లా కోఆర్డినేటర్‌గా గత 10 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తునటువంటి సామాజిక సేవ కార్యమాలు, ప్రచారాలు, అవగాహన సదస్సులు,



పలుకార్యక్రమాలు చేశారు. వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలలో పని చేస్తూ కన్స్యూమర్ రైట్స్, నిస్సహాయులకు, వయోవృద్దులకు కనీస అవసరాలు తీర్చేవారు. సేవలకు గుర్తింపుగా తెలంగాణ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా డ్రీమ్స్ అచీవ్ మెంట్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐబిఆర్ డైరెక్టర్ హారిక, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ పవార్, సోషల్ జస్టిస్ ఉమెన్ ఎంపవర్మెంట్ బోర్డు జాతీయ కోఆర్డినేటర్ కిషోర్ అమర్ క్తి ఆయుష్మాన్, ఎఫ్.సి.ఐ ఖాది జాతీయ సభ్యులు సత్యనారాయణ, ఆర్ఎస్ఐబిఆర్ జాతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## భక్తిశ్రద్ధలతో నాగులపంచమి వేడుకలు



*బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :*

బచ్చన్నపేటతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం భక్తులు ఘనంగా నాగుల పంచమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు కుటుంబ సమేతంగా పుట్టల దగ్గరకి వెళ్లి పసుపు, కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి నాగదేవతకు పూజలు చేశారు. అదేవిధంగా పుట్టలో పాలుపోసి నాగమ్మ తల్లి ఇంటిల్లి పాది ని చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండేలా ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా దీవించు తల్లి అంటూ నాగమ్మను వేడుకున్నారు.

## మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఎన్నిక

*రఘునాథపల్లి, జూలై 29 ప్రభాతవార్త :*

మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మంగళవారం ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడిగా ఇట్టబోయిన వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వై.కుమార్ గౌడ్, ఫోటోగ్రాఫర్ గౌరవ అధ్యక్షులుగా యం.నాగమౌళి, జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా యం.సాంబ, ఉపాధ్యక్షులుగా సి.ఎచ్. ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా యం. రమేష్, కోశాధికారిగా జి.ప్రదీప్, ఆర్గనైజర్ యం.కిషోర్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్.మల్లేష్, సి.ఎచ్.రమేష్, టి.ప్రశాంత్, పి. మహేష్, ఎస్.సాయి కుమార్, బి.అరవింద్, బి.సతీష్, వి.సోమరాజు, సి.ఎచ్.రాజురహీమ్, జి.శరత్, యం.ధనుష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ గుడిలో నాగులపంచమి వేడుకలు

*జనగామ కల్చరల్, జూలై 29 ప్రభాతవార్త :*



బాలాజీ నగర్ శ్రీరేణుక ఎల్లమ్మ నాగమ్మ రూపంలో విశేషంగా భక్తులకు దర్శనమిచ్చింది. గుడిలో శ్రావణమాసం మొదటి మంగళవారం నాగుల పంచమి సందర్భంగా మహిళా భక్తులు అశేషంగా వచ్చి పుట్టకు నాగదేవతకు పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈరోజు పుట్టలో పాములకు పాలు పోయడం వల్ల, నాగదేవతలను దర్శించుకోవడం వల్ల,సర్ప దోషాలు అన్ని తొలిపోతాయని చాలామంది నమ్ముతారు. మరోవైపు పంటలను నాశనం చేసే వాటిని సంహరించి అన్నదాతలకు ఎంతగానో సహాయపడే నాగజాతి అంతరించి పోకుండా రక్షించుకోవచ్చని, తమ కోరికలన్నీ నెరవేరుతాయని చాలామంది భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అర్చకులు మారుపాక శ్యాంప్రసాద్ మరియు పరిసర కాలనీ భక్తులు పాల్గొన్నారు.

## పానాది భూమి ఇవ్వాలని వ్యక్తిపై దాడి

*బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :*

వ్యవసాయ బావివద్ద పట్టాభూమి నుండి పానాది ఇవ్వాలని కక్షతో నలుగురు వ్యక్తులు ఇంట్లోకి వెళ్లి దాడి చేసిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలోచోటుచేసుకుంది. పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం ఇటికాలపల్లి గ్రామానికి చెందిన రైతు ఆత్కూరి లింగయ్యకు చెందిన 34 గుంటల పట్టాభూమి నుండి పానాదికి భూమి ఇవ్వాలని, గత కొంతకాలంగా రాసూరి ఐలయ్య కుటుంబ సభ్యులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు.

## మతి స్థిమితం సరిగా లేక మహిళ ఆత్మహత్య

*తరిగొప్పుల, జూలై 29 ప్రభాతవార్త:*

మతిస్థిమితం కోల్పోయి ఏమి చేస్తున్నదో తెలియనిస్థితిలో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అబ్దుల్‌నాగారం గ్రామంలో చోటు చేసుకుంది. మృతురాలి భర్త తీగుళ్ల రవి తెలిపిన వివరాల ప్రకారం.. తిగుళ్ల రేణుక(40) గత కొన్ని సంవత్సరాలుగా మెదడులోని నరాలు దెబ్బతినడంతో మతిస్థిమితం సరిగ్గా లేక సోమవారం రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంటి బయటకు వచ్చి ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకుందని, వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మృతి చెందిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గుగులోత్ శ్రీదేవి తెలిపారు.

# పాలకుల విధానలతో దివాలా తీస్తున్న రైతాంగం

నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త

ప్రభుత్వ విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాలకు అతీతంగా రైతంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు. మంగళవారం అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్), ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు కేశెట్టి సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నే వాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని, ఆదివాసీ గిరిజనులకు 1-70 పీసా చట్టాలను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తూనికకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్భంధాలను తట్టుకొని భూస్వామ్యులకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్ట సభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొతుకగా అసెంబ్లీ టైగర్‌గా నిలిచాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు అక్కపెల్లి రమేష్, ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్, న్యూడెమాక్రసీ డివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి, కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి కొత్తకొండ శ్యామ్, నాయకులు కొండం వీరేంద్రస్వామి, బిఆర్ఎస్ మండల నాయకులు కడారి కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు పెసరు సాంబరాజ్యం, బిఆర్పి నాయకులు బుర్రి సాగర్, తనుగుల శ్రీకాంత్, ఆదివాసీ సంఘ నాయకులు ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, కర్నే సాంబయ్య, పార్టీ నాయకులు కేశెట్టి పెద్ద సాంబయ్య, ఆకుల రాజేందర్, కొప్పుల సమ్మక్క, వక్కల రాజమౌళి, సూరయ్య, గుర్రం రవి, శనిగరపు జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ ఆశయాలను కొనసాగించాలి



నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త

మాంకలి శ్రీనివాస్ ఆశయాలను కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట మండలం ఇటికాలపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన సిపిఎం మండల కమిటీ సభ్యులు ఇటికాలపల్లి గ్రామ శాఖ కార్యదర్శి మాహంకాలి శ్రీనివాస్ సంతాప సభ ఇటికాలపల్లి గ్రామంలో పార్టీ గ్రామ కార్యదర్శి ఎస్కే అన్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహంకాళి శ్రీనివాస్ చిన్న వయసులో మరణించడం వారి కుటుంబానికే కాకుండా సీపీఎం పార్టీకి కూడా తీవ్ర నష్టమని అన్నారు. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో బూర్జువా పార్టీల ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీలో కొనసాగాలని గ్రామంలోని పోడు రైతులను ఏకం చేసి హక్కు పత్రాల సాధన కోసం పోరాడాలని, పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులను సిపిఎం నాయకత్వంలో తిప్పికొట్టారని అన్నారు. గ్రామంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అలాంటి నాయకుడు చనిపోవడం సిపిఎం పార్టీకి తీవ్ర నష్టమని అన్నారు. ప్రసుత్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే మహంకాళి శ్రీనివాస్‌కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, ముంజల సాయిలు, జిల్లా నాయకులు ఈర్లపైడి, నల్లబెల్లి మండల కార్యదర్శి కడియాల మనోహర్, కడియాల వీరచారి, పార్టీ ఇతికాలపల్లి గ్రామ నాయకులు పెండ్యాల సారయ్య, భసిక మొగిళి, వనాచారి గోనె మల్లారెడ్డి, మూడు సుఖ్య, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గన్నారు.

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

దుగ్గొండి, జులై 29, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో వైద్య సిబ్బందది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించాలని డిప్యూటి డీఅండ్ హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. సిబ్బంది రిజిస్టర్లను ఫార్మసిస్టు గదిని ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు ఎలాంటి వ్యాదులు రాకుండా అవగాహన పరచాలన్నారు. కాల్చివడపోసిన నీరు త్రాగాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. చికెన్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వ్యాదులు రాకుండా జాగ్ర త్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే నేషనల్ అవార్డుకు ఉపాధ్యాయులు చైతన్య

చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కుండె చైతన్య మహాత్మజ్యోతిబాపూలే నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటి ఫౌండర్ డా.ఆకుల రమేష్ తెలిపారు. ప్రస్తుతం చైతన్య మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లక్ష్మిపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. కాగా చైతన్య తాను పనిచేసే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయసాగారు. పాఠశాలల విద్య, సౌకర్యాలు వంటి విషయాలపైన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. సేవలను గుర్తించిన స్ఫూర్తి సంస్థ బాధ్యులు అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాగా ఆగస్టు 30 హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చైతన్య ఈ అవార్డును అందుకోనున్నారు. జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక కావడం పట్ల తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

## గ్రంధాలయంతో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

దుగ్గొండి, జులై 29, ప్రభాతవార్త

గ్రంధాలయంతో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్



మంగళవారం నాచినపల్లి, మల్లంపల్లి పాఠశాలో కాంప్లెక్స్ సమావేశంలో గ్రంధాలయ పుస్తకాలను వినియోగిస్తూ సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి గ్రంధాలయానికి వెళ్లి చదువుకోవాలన్నారు. గ్రంధాలయ నిర్వహణ ఎలా చేయాలో వివరించారు. పుస్తకాలను ఎలా వినియోగించుకోవాలో తెలిపారు. పుస్తకాలను ఏవిధంగా అమర్చాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి, భద్రమ్మ, శ్రీనివాస్, బిక్షపతి, నాంపల్లి రాజయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఓబీసీ 10వ మహాసభను విజయవంతం చేయాలి



నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త

అఖిలభారత జాతీయ ఓబీసీ 10వ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయం ఆవరణంలో బీసీ నాయకుల సమక్షంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి జనాభ దామాషా ప్రకారం అన్ని రంగాలలో బీసీ రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చెన్నూరి రవిముదిరాజ్, బొనగాని రవీందర్, మరుపల వీరస్వామి, నర్సంపేట మండల ఉపాధ్యక్షులు బేతి విశ్వబిందు, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్‌యాదవ్, సంకటి శ్రీనివాస్‌గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్‌కుమార్‌యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత పద్మశాలిసంఘం నూతన కమిటి ఎన్నిక



నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త

అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటిను మంగళవారం ఎన్నుకున్నారు. నర్సంపేట పట్టణ అధ్యక్షులుగా గాజుల సాంబయ్య, ప్రధానకార్యదర్శిగా బాల్నె జగన్, మండల కమిటీ ఇంచార్జిలుగా గుల్లపల్లి సుధాకర్, బలభద్ర రవీందర్, దిడ్డి గణేష్, రాంపెల్లి లింగమూర్తి, బూర చంద్రరావులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా వారు తమ ఎన్నిక పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్, కూచన లింగయ్య, తుమ్మ ఏకాంబరం, పెండెం భాస్కర్, ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య, కొండ్లె క్రాంతి కుమార్, సమ్మయ్య, బంక పరమేష్, సామల సత్యం, కొబ్బరికాయల సాంబయ్య పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త



పట్టణంలోని జీడయ్యపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం బాంజిపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అరుణ్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున దోమల ఉధృతి ఎక్కువగా ఉంటుందని దోమలు లేకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుంతలు, మట్టికుండలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఆరోగ్య పస్థితిపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డా.శ్రావణ్, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తా

**20, 21 వార్డులల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటన..**
**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బాలయ్యపల్లి గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే..**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..**
**చిన్నకోడెపాక గ్రామ ఎంపీటీసీ పరిధిలోని ముఖ్య నేతలతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం..**

భూపాలపల్లి,జూలై 29, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20, 21 వార్డులు హనుమాన్ నగర్, శాంతినగర్ తదితర వార్డులల్లో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇతర శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వారి సమస్యలతో కూడిన దరఖాస్తులను ఎమ్మెల్యే కు ఇవ్వగా, వారి సమస్యలను వింటూ కాలనీల్లో కలియతిరిగారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా



పరిష్కరిస్తామని, పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ఎమ్మెల్యే అన్నారు. కాలనీలల్లో ముఖ్యంగా తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా, కాలనీలో నెలకొన్న విద్యుత్, పారిశుధ్య సమస్యలను అధిగమించేందుకు మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఓసీ 2 తో ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడి పలువురి ఇళ్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారికి వెంటనే పరిష్కార మార్గం చూపాలని సింగరేణి జీఎం, ప్రాజెక్టు ఆఫీసర్ కు ఎమ్మెల్యే సూచించారు.నాగుల పంచమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్...మహిళలు అత్యంత పవిత్రంగా కొలిచే నాగుల పంచమి ఈరోజు. ఈ పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా నాగదేవత ఆలయాలు, పుట్టల వద్ద మహిళలు పాలుపోయడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా, భూపాలపల్లి లోని హనుమాన్ ఆలయం లో ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగదేవత విగ్రహానికి పాలు పోశారు. ఆ నాగేంద్రుడి దివ్యమైన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రార్థించారు.లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో కొత్తపల్లిగోరి మండలం బాలయ్యపల్లి గ్రామానికి చెందిన మొత్తం 10 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతీ ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ చిన్నకోడెపాక(కొత్తపల్లిగోరి మండలం) ఎంపీటీసీ గ్రామాల పరిధిలోని ముఖ్య నేతలతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపొందాలని సూచించారు. గ్రామాలల్లో గ్రూపులుగా విడిపోయి పార్టీకి నష్టం కలిగేలా చూస్తే మాత్రం సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# సమస్యల సాధన కోసం ఉపాధ్యాయులు ఉద్యమించాలి.

**డిటిఎఫ్ జిల్లా మండల ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి.**

చిట్యాల, జూలై 29 ప్రభాతవార్త:

సమస్యల సాధన కోసం ఉపాధ్యాయులంతా ఐక్యంగా ఉద్యమించాలని డిటిహెచ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి పిలుపునిచ్చారు. ఆగస్టు 1 ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని డి టి ఎఫ్ చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని. ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పిఆర్సి రద్దుచేసి పాత పెన్షన్ విధానా న్ని పునరుద్ధరిస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న డిప్యూటీ డీఈవో , డీఈవో లను, ఖాళీలుగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలని కోరారు .కేజీబీవీ ఎస్ ఎస్సి ఏ ఉద్యోగులు సమ్మె చేసిన కాలానికి వేతనం ఇవ్వాలన్నారు. అదేవిధంగా సమ్మె సందర్భంగా ఒప్పుకున్న అన్ని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్ ఉద్యోగులకు జీరో వన్ జీరో పద్దు కింద వేతనాలు చెల్లించాలని, గురుకుల పాఠశాలల సమయాన్ని ఉదయం 9 గంటలకే పాఠశాల ప్రారంభించాలని అన్నారు. ఇంకా మిగతా సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన మూడు దశల పోరాట కార్య క్రమంలో భాగంగా మొదటి దశ కార్యక్రమం పూర్తి అయినందున రెండవ దశ కార్య క్రమమైన జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మిగతా అన్ని రంగాల ప్రజలు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ ఈ వీరేశం రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ సుదర్శన్ జిల్లా కౌన్సిలర్ పి వెంకట్రాం నరసయ్య పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు...

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**
**"ప్రజా ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం.**
**..శాంతినగర్ లో ప్రాథమిక పాఠశాల ప్రారంభం.**
**ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసిన ఎమ్మెల్యే.**

చిట్యాల, జూలై 29 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయ ని ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు ఉన్నారు. మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ లో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆయన డీఈవో ముద్దమల్ల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు డైట్ చార్జీలను పెంచి , నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక పాఠశాల దశ విద్యార్థి జీవితాన్ని మార్చే దశ అని అభివర్ణించారు. విద్యార్థులు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపి ప్రభుత్వ సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఎంఈఓ కోడెపాక రఘుపతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ చింతల శ్వేతా సుమన్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అరకొండ కుమార్, నాయకులు గడ్డం కొమురయ్య, పర్లపల్లి కుమార్, గ్రామస్తులు, విద్యార్థు లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లో విశ్వబ్రాహ్మణులకు మొండి చేయి

చిట్యాల, జూలై 29 ప్రభాతవార్త:



మండలంలోని చల్లగరిగా గ్రామంలో నివసిస్తున్న విశ్వబ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మొండి చేయి చూపారని విశ్వబ్రాహ్మణుల సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ , గ్రామ అధ్యక్షుడు పోతుగంటి చంద్రమౌళి, సిద్దోజు శ్రీనివాస చారి లు ఉన్నారు. మంగళవారం వారు ఇక్కడ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 60 కుటుంబాలు గ్రామ సేవకై, కులవృత్తిని నమ్ముకుని కడు పేదరికంతో కుటుంబాలను పోషిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కిరాయి ఇళ్లల్లో జీవనం సాగిస్తున్న తమపై అధికారులు ప్రభుత్వం చిన్న చూపు చూడడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారు లు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి తమకు అర్హతలను బట్టి దశలవారీగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు సిద్దోజు రామ్ బ్రహ్మచారి, పోతుగంటి సంతోష్, ఆనంద చారి, కళ్యాణ్, సిద్దోజు మురళి, బ్రహ్మచారి, తదితరులు ఉన్నారు.

## నర్సింగ్ ఉపాధ్యాయ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం.

చిట్యాల, జూలై 29 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఇంటర్ నర్సింగ్ విద్యార్థులకు బోధించేందుకు నర్సింగ్ ఉపాధ్యాయురాలి పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ సుమలత తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ చేసిన అభ్యర్థులు ఈనెల 30, 31 ఆగస్టు 1 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. మెరిట్ ను బట్టి అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పెషల్ ఆఫీసర్ సుమలత తెలిపారు. అర్హతలు, ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరా రు.

## ఉత్సాహంగా జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

**భూపాలపల్లి, జూలై 29, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు మంగళవారం విజయవంతంగా జరిగాయని అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని చెప్పడం జరిగింది. రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు భూపాలపల్లి లో నిర్వహిస్తే అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జయశంకర్ భూపాలపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ అండర్ 8, 10, అండర్ 12 అండర్ 14 16.18..20 మెన్ ఉమెన్.,బాల బాలికలకు రన్నింగ్, లాంగ్ జంప్, జావలిన్ త్రో, షాట్ పుట్ క్రీడాంశాలలో పాల్గొనడానికి జిల్లా నలుమూలల నుండి 450 మంది క్రీడాకారులు హాజరై వారి ప్రతిభను చాటారని, ఇందులో ఎంపిక అయిన క్రీడాకారులకు హనుమకొండ లో జరగబోయే రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ స్టేడియం కోచ్ రఘువీర్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పర్ష శ్రీనివాస్, జాగరి అజయ్, ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి పూర్ణిమ గాజర్ల శ్రీనివాస్, సృజన, విజయ్, రమేష్ ,గౌతమి, జితేందర్, విజయలక్ష్మి ,రాజబాబు ,లక్ష్మణ్ కే రాజన్న ,సిరంగి రమేష్, తమ్మన వేణి రాజయ్య. శైలజ తదితరులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి

-నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
-సీజనల్ వ్యాదుల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి

బయ్యారం, జూలై 29, ప్రభాతవార్త:



సీజనల్ వ్యాదులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సీజనల్ వ్యాదుల ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బయ్యారం పిహెచ్‌సిని సందర్శించారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాఫ్రాబాద్ గ్రామాన్ని సందర్శించి డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి అందించిన చికిత్సను అడిగి తెలుసుకున్నారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరాతో, పిహెచ్‌సిలో అడ్మిట్ అయిన పెషంట్‌లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి ఫీవర్‌వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్, ఐసిటిసి సెంటర్‌ను సందర్శించి నెలవారిగా ఎన్ని పాజిటివ్ కేసులు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి పెషంట్‌లు అధికంగా వస్తున్నందున సిబ్బంది ఆసుపత్రి పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో డియంహెచ్‌వో, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండడమే కాకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. నీటిని శుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు సీజనల్ వ్యాదుల బారిన పడకుండా అరికట్టవచ్చన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తచెదారం ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలన్నారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఉండాలన్నారు. వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని, మందులు సరిపడా నిల్వ ఉంచుకోవాలని, పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలని, నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ చేపించాలని, సీజనల్ వ్యాదులపై ప్రత్యేక దృష్టి జిల్లాను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా నిలిపే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి రమేష్‌రాథోడ్, డిపిఒ హరిప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, ప్రసాద్, కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారితో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కుపాదం మోపుతామని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం గాంధీపురంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ మేరకు రెండు క్వింటాళ్ల నల్లబెల్లం, 20లీటర్ల గుడుంబా, 300లీటర్ల గుడుంబ పానకం, పత్రాలు లేని 11మోటారు సైకిల్స్‌ను, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి ఎస్సై జితేందర్, రూరల్ ఎస్సై దీపిక, కురవి ఎస్సై కరుణాకర్, ఆర్.ఎస్సై పుల్లారావు, కేసముద్రం ఎస్సై నరేష్, మహబూబాబాద్ రూరల్ ఎస్సై రవికిరణ్, టౌన్ ఎస్సై మౌనిక, ఎస్సై వెంకటేశ్వర్లు, ఐటికోర్, స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సమన్వయం కీలకం

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సమన్వయం అత్యంత కీలకమని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు సమయంలో వేగంగా స్పందించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తు ప్రణాళికలు, అప్రమత్తతతో సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం త్వరలో జిల్లాలో విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో 20మంది ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ఆగస్టు 14వరకు మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందులో పాల్గొని విపత్తు సమయంలో తక్షణ సహాయంపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, జెడ్పిసిఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ మధుసూదనరాజు, ఎన్‌డిఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్రకుమార్, ఏఎస్పై ప్రదీప్‌కుమార్, నరేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటపై రైతులకు అవగాహన

-స్వయంగా కూలీలతో కలిసి నాటు వేసిన
జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 29, ప్రభాతవార్త:

మహబూబాబాద్ మండలంలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు క్షేత్ర పర్యటన చేసి రైతులకు వరి నాటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తూ స్వయంగా కూలీలతో కలిసి నాటు వేశారు. ఈ సందర్భంగా శనిగపురం శివారు చెరువుకొమ్ముతండాలో పర్యటించి రైతులతో మాట్లాడుతూ వరి నాటు వేసే ఏడు, ఎనిమిది రోజుల ముందు ఒక ఎకరం నారుమడికి ఒక కేజీ కార్బోఫ్యూరాన్, 3జి గుళికలు వేసుకోవడం ద్వారా ప్రధాన పొలంలో నాట్లు వేసుకున్న తర్వాత వరిలో కాండం తొలిచే పురుగు తొందరగా ఆశించకుండా అరికట్టవచ్చన్నారు. నారు పోసిన 20నుండి 25రోజుల తర్వాత నాటు వేసుకోవడం వల్ల అధిక పిలకలు వస్తాయన్నారు. నాటు వేసేటప్పుడు చదరపు మీటరు పరిధిలో 33కుదుర్లు ఉండేటట్లుగా నాటుకుంటే అధిక పిలకలు వచ్చి దిగుబడి ఎక్కువ రావడం జరుగుతుందని తెలిపారు. నాటు వేయుటకు వారం రోజుల ముందే సింగిల్ సూపర్ పాస్పేట్ రెండు బస్తాలు వేసి కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనం పెరిగి మొక్కకు నత్రజని తగిన మోతాదులో అందుతుందన్నారు. జింక్ లోపం ఉన్నట్లైతే ఎకరాకు 10కిలోల జింక్ సల్ఫేట్ 21శాతం నాటు వేయుటకు రెండు రోజుల ముందు వేసి దమ్ము చేసుకోవాలని దీనివల్ల జింక్ లోపం నివారించవచ్చన్నారు. రైతులు ఆగస్టు 15లోపు వరినాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, టెక్నికల్ అధికారి రాజు, మోహన్, ఏఈవో సాయిప్రకాష్, రైతులు వాంకుడోత్ భద్రు, వాంకుడోత్ వీరు, రాములు పాల్గొన్నారు.



## పెండింగ్ కేసుల విచారణను వేగవంతంగా పూర్తిచేయాలి

-సీరోల్, మరిపెడ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన
జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో పెండింగ్ కేసుల విచారణను త్వరితగతిన పూర్తిచేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సీరోలు, మరిపెడ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, నామినల్ రోల్, ప్రాపర్టీ రూమ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసుల విచారణలో ఏమైనా సందేహాలుంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మరిపెడలో నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్‌తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ సిబ్బంది అన్ని రకాల విధులను తెలుసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలని, కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేలా ఉండాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, 24గంటలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను కాపాడాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డుప్రమాదాలపై కమ్యూనిటి పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని, నేరాల నివారణకు, విచారణకు కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ పర్యటనలో సీరోలు స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్, సిఐ రాజ్‌కుమార్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుళ్లు రేణుక, సంజీవరావు, మరిపెడ పోలీస్ స్టేషన్ నుండి సిఐ రాజ్‌కుమార్, ఎస్‌హెచ్‌వో సతీష్, హెడ్‌కానిస్టేబుల్ మంగ్య, కానిస్టేబుల్ కుమార్, రాజశేఖర్, సతీష్, సాయికిరణ్, స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలను పరిష్కరించాలి

బయ్యారం, జూలై 29, ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుడుం వీరభద్రం కోరారు. మంగళవారం బయ్యారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట ధర్నా నిర్వహించి డాక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినందున ఆదివాసి, గిరిజన పేద ప్రజలు ఉంటారని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీరు కలుషితం కావడంతో విషజ్వరాలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదని, దోమలబారిన పడిన ప్రజలు రోగాల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్య సిబ్బంది లేకపోవడంతో గ్రామాల్లో పేదలకు వైద్యం అందడంలేదని, ప్రైవేట్ వైద్యంతో అధిక ఫీజుల దోపిడి వల్ల ప్రజలు ఆర్థికంగా సతమతం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, లక్ష్మి నారాయణ, శేషు, రమేష్, నర్సయ్య, రాజేష్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వర్క్ పూర్తిచేసిన వారిని మానసిక కౌన్సిలర్‌లుగా నియమించాలి

మహబూబాబాద్ టౌన్, జూలై 29, ప్రభాతవార్త:



సోషల్ వర్క్ పూర్తిచేసిన అభ్యర్థులు కౌన్సిలింగ్ అనే సబ్జెక్టును ఒక చదువుకున్నందున వారిని మానసిక కౌన్సిలర్‌లుగా నియమించాలని సోషల్ వర్కర్ అసోసియేషన్ సభ్యులు జలగం కవిత, పంజా నరేష్‌లు కోరారు. మంగళవారం జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జూన్ నెలలో ప్రభుత్వం అన్ని రకాలైన గురుకుల పాఠశాలలు, కళాశాలలో కౌన్సిలర్లని నియమించాలని కేంద్ర పిల్లల సంరక్షణ సంస్థ కోరడం జరిగిందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు దేశంలో ఉన్న అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు మానసిక కౌన్సిలర్లను నియమించాలని తీర్పు వెలువరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సోషల్‌వర్క్ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## బయ్యారం ఆదివాసీ జెఎసి కమిటీ ఎన్నిక

బయ్యారం, జూలై 29, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో మంగళవారం సమావేశం నిర్వహించి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించడానికై మండల జాయింట్ యాక్షన్ కమిటీని నియమించారు. కమిటీ చైర్మన్‌గా వర్స ప్రకాష్, వైస్‌చైర్మన్‌గా అలెం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సనప సోమేష్, మనమ్మ, రమేష్, రాజేష్, శ్రీధర్, మల్సూర్, హరీష్‌బాబు, సాంబశివరావు, రామారావు, భాస్కర్, వెంకన్న, రాజు, చాట్ల సంపత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు జులై 29 ప్రభాతవార్త:



ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ భక్తి భావనను పెంపొందించుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని దైవాన్ని నమ్మిన వారిని ధర్మం కాపాడుతుందని అన్నారు. ప్రజల్లో భక్తి భావం పెరిగినప్పుడే మానసిక అశాంతి తొలగుతుందన్నారు. చర్లపాలెం, గోపాలగిరి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కాందాడి అచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, పెదగాని సోమయ్య, అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పేరటి యాకూబ్ రెడ్డి, ధర్మారపు మహేందర్, నాగిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఎనమాల శ్రీనివాస్, బీరెల్లి లావణ్య, ధర్మారపు వెంకన్న, ధర్మారపు సుధాకర్, అమీజ్, వాసు, గూడెల్లి శేఖర్, సాయిలు, వెంకట మల్లు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపిపి దంపతులకు
## పుష్పగుచ్చాల అందచేత

నెల్లికుదురు, జులై 29, ప్రభాతవార్త



మండలంలోని మేచ రా జుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు దంపతులు గత 6నెల లుగా విదేశం అమేరికలో ఉండి, ఇటీవల స్వదేశం స్వగ్రామం మేచరాజుపల్లికి చేరుకున్న శుభసంతోషాన, స్వగ్రామంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మార్యధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేయడంతోపాటు శాలువాలను కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి దంపతులు మాట్లాడుతూ.... విదేశాల్లో పర్యటించినప్పటికిస్వదేశం, స్వగ్రామం, స్వగ్రామ ప్రజలపై ప్రేమాభిమానాలు ఎప్పటికి మరిచిపోనివని, అమేరికాలో ఉన్నప్పటికి స్వగ్రామం, మండలం, రాష్ట్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే గుర్తొచ్చేవారని చెప్పుకొచ్చారు . ఈ కార్యక్రమంలో కొత్తూరి విజయకుమార్, దొడ్ల తిరుపతి, పెద్దబోయిన వెంకన్న, కోటగిరి గుంశావలీ, తూరపాటి శ్రీను, బత్తిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటీసి కుటుంబానికి పరామర్శ

నెల్లికుదురు, జులై 29, ప్రభాతవార్త



మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసి నలమాస బిక్షపతి తల్లి నలమాస నర్సమ్మ ఇటీవల మృతి చెందగా మంగళవారం నిర్వహించిన 5వ రోజు కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని శ్రద్దాంజలి ఘటించి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్, మాజీ ఎంపిపి గోగుల మల్లయ్య, కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర కోఆర్డీనేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, ఎల్ఎచ్‌పిస్ మండల అద్యక్షులు జాటోతు వీరన్ననాయక్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు సుందర్‌నాయక్, తోత్రాద్రీ, నలమాస సోమయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇస్తామని మాట, నిలబెట్టుకున్నారు

ఇనుగుర్తి ప్రభాతవార్త:

ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండలంలోని కొమటిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలను గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశంతో కలిసి మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ మాట ఇచ్చి మడమతిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేదల ఆకలి తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అందుకే గత పది సంవత్సరాలలో కార్య రూపం దాల్చని పథకానికి శ్రీకారం చుట్టి నిరుపేదలకు సన్న బియ్యంతో పట్టెడు అన్నం పెడుతున్న గొప్ప మనిషిని రేవంత్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టం యకమూర్తి, ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న, కీమా నాయక్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య, షేరు శ్రీనివాస్, మండల నాయకులు గోసుల మల్లేష్, బల్లవరం కృష్ణమూర్తి, అల్లి లక్షి ్మ నారాయణ, డీలర్ జల్లే నరసయ్య, పంచాయతీ కార్యదర్శి జాఫర్,, దొండ శ్రీను, మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## బుడ్డ తండా వాసికి ఇండియన్ ఎయిర్లైన్స్ లో ఉద్యోగం

నర్సింహులపేట, ప్రభాతవార్త:



నర్సింహులపేట మండలంలోని అజ్మీర తండా జీపి పరిధిలోని బుడ్డ తండాకి చెందిన జాటోత్ వెంకటేష్ ఇండియన్ ఎయిర్లైన్స్ లో ఉద్యోగం వచ్చింది. తండాకు చెందిన జాటోత్ వెంకటేష్ బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ లో డిగ్రీ పట్టా పొందాడు. చిన్ననాటి నుండి చదువులో అత్యుత్తమ ప్రతిభ చాటేవాడు. ఈ క్రమంలో ఇటీవల ఇండియన్ ఎయిర్లైన్స్ ఉద్యగంలో సెలక్ట్ అయి జాయింట్ టెక్నికల్ ఆఫీసర్ ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుండి కష్ట పడి తనను చదివించారని వారి కష్టం వృధా కాలేదని చెప్పారు. త్వరలో ఢిల్లీలోని ఎయిర్పోర్టులో జాయింట్ టెక్నికల్ ఆఫీసర్ గా విధుల్లో చేరనున్నట్లు తెలిపారు. కాగా తమ తండా నుంచి గొప్ప ఉద్యోగం సాధించి డిల్లీలో ఉద్యోగం చేయబోతున్న వెంకటేష్ ్థ తండావాసులు అభినందించారు.

## సీసీరోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు

ఇనుగుర్తి ప్రభాతవార్త:

మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేసి చూపించే మంచి మనసున్న నాయకుడు రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అని మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కశరబోయిన విజయ్ యాదవ్ అన్నారు మండలంలోని చిన్ననాగరం గ్రామంలో ఎంపీ ముదిరాజు రవిచంద్ర 20 రక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, భిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఏర్పాటుకు సహకరించిన అన్ని గ్రామాలకు అండగా ఉంటానని మండల ఏర్పాటు సమయంలో ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షలతో సిసి రోడ్లు సాంక్షన్ చేశారని రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు భిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా మండలంలోని వివిధ గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు చేశారని ఇంతటితోనే ఆగకుండా మండల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తారని వారు ఆకాంక్షి ంచారు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, స్థానిక మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీ కవిత, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు సహకారం, కృషితో మండలం ఏర్పాటు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయలేదని ఇక ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిదని ఎద్దేవా చేశారు ఆరు గ్యారంటీల హామీ తో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసి ప్రభుత్వం నడపడంలో విఫలమయిందని భిఆర్ఎస్ పార్టీ మండలం ఇచ్చిందనే కోపంతో మండల కార్యాలయాలు ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రజలు తిరగబడక ముందే అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు




## గురుకులంలో 31న స్పాట్ అడ్మిషన్లు

### ప్రిన్సిపల్ జయశ్రీ ప్రకటన

ఇనుగుర్తి ప్రభాతవార్త:



జూలై 29 మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సీట్లకు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయశ్రీ మంగళవారం తెలిపారు 2025 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన మిగిలిన కులాలు గ్రూపుల కేటగిరీగా సీఇసి గ్రూపు యందు ఎస్సీ 14, ఎస్టి 02, బిసి 01, ఓసి 02, మైనారిటీ 01, మొత్తం 20, హెచ్ఇసి గ్రూపు యందు ఎస్సీ 16, ఎస్టి 01, బిసి 05, ఓసి 02, మైనారిటీ 01 మొత్తం25 సీట్లు భర్తీ చేయనున్నట్లు అడ్మిషన్ కోరుకునే విద్యార్థిని లు తమ ఒరిజినల్ పదవ తరగతి మెమో, కులం, ఆదాయం, జనన ధ్రువ పత్రం, మొదలైన ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ 31 తేదీ ఉదయం 9 గంటలకు కళాశాలలో హాజరై నమోదు చేసుకోవాలని ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని తల్లిదండ్రులు విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## పిల్లలు చిన్నవారే కానీ వారి మనసే పెద్దది

ఇనుగుర్తి ప్రభాతవార్త:



ఒక వృద్ధురాలికి వారం రోజులపాటు నిత్యవసర సరుకులు పండ్లు అందజేసిన అరుదైన సన్నివేశం మండల కేంద్రం బోయినవాడలో చోటు చేసుకుంది మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ పాఠశాల పిల్లలు మానవత్వాన్ని చాటారు తల్లిదండ్రులు పుట్టినరోజు సందర్భంగా మరియు రోజువారీగా స్కూలుకు వచ్చేటప్పుడు ఇచ్చే చిల్లర రూపాయి రెండు రెండు రూపాయలు అన్నిటిని కూడ పెట్టి వృద్ధురాలికి వంట సరుకులు నిత్యావసరాలు పండ్లు మంగళవారం అంద చేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాలకట్టయ్య మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఇటువంటి ఆలోచన రావడం అభినందనీయమని అభాగ్యులకు వారికి తోచిన రీతిలో సహాయం చేయడం చాలా గొప్పనైన విషయమని వారి వయసు మాత్రమే చిన్నదని మనసు చాలా గొప్పదని నేటి సమాజంలో సొంత వారిని అసహ్యించుకునేటువంటి పరిస్థితిలలో ఈ చిన్న పిల్లలకు ఇటువంటి ఆలోచన సేవా భావం కలగడం ఆశ్చర్యానికి గురి చేసిందని వారి పట్ల చిన్నప్పటినుండే ఇటువంటి సేవా దృక్పథాన్ని పిల్లల్లో అవలంబింప చేయాలని చెప్పడం కాదు చేసి చూపించడం మనస్ఫూర్తిగా అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎండి ఆసీనా మరియు నవ్య టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలి

### -ఎంపీడీవో రాదిక

నరసింహుల పేట... ప్రభాత వార్త:

ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా పోషకాహారం అందించాలని ఎంపీడీవో రాధిక పాఠశాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని వంతడపల కేజీబీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అనంతరం విద్యార్థులకు అందించే పోషక ఆహారం రికార్డులను పరిశీలించి తప్పనిసరిగా విద్యార్థులు అన్ని రంగాల్లో రానించి విద్యాబోధన నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కేజీబీ ప్రిన్సిపాల్ స్వప్న పంచాయతీ కార్యదర్శి సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ ఉద్యోగుల ఐక్యత చాటిచెప్పాలి

## సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా

*గూడూరు, జూలై 29, ప్రభాతవార్త*

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన మహాధర్నా ద్వారా సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్యతను ప్రభుత్వానికి చాటి చెప్పాలని పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు మిరియాల సతీష్‌రెడ్డి అన్నారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గూడూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాధర్నాకు ఓపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డిఎలు, ఇతర బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఆశ్రమ పాఠశాలల్లో ప్రధాన సమస్యగా ఉన్న పండిట్ల, పిఇటిల ఉన్నతీకరణ జరపాలని డిమాండ్ చేసారు. కెజిబివి ఉద్యోగుల సమ్మెకాలపు వేతనాలను కూడా వెంటనే విడుదల చేయాలని, 317 జిఓ భాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్‌రెడ్డి, సిహెచ్ శ్రీధర్‌లతో పాటు ఇటీవల డాక్టరేట్ పురస్కారం అందుకున్న మండలానికి చెందిన ఉపాధ్యాయుడు గోపినాథ్‌లను పిఆర్టీయుటిఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రవిచంద్ర, ఎం వెంకటేశ్వర్లు, బాలయ్య, లక్ష్మపతి, మురళీధర్, పగడయ్య, కమలాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రమేష్, లక్ష్మయ్య, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## లైన్‌తండాలో పోలీసుల కార్డన్ సెర్చ్
## గుడుంబా, బెల్లం, మద్యం స్వాధీనం

*గూడూరు, జూలై 29, ప్రభాతవార్త*

మండలంలోని లైన్‌తండా గ్రామంలో గూడూరు పోలీసులు మంగళవారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సదరు వివరాలను సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు విలేకరులకు వెల్లడించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో గుడుంబా తయారీకి ఉపయోగించే ఆరు బస్తాల పటిక, రెండు బస్తాల బెల్లం, కొంత గుడుంబా, మద్యం బెల్టుషాపుల్లో లభించిన మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని రెండు వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 20 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేసి సంబంధిత కేసుల్లో జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తండావాసులను సమావేశ పరచి గుడుంబా, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి వివరించి యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో గంగారం ఎస్ఐ రవికుమార్‌తో పాటు మొత్తం 48 మంది సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.



## సబ్‌స్టేషన్‌లో నూతన బ్రేకర్ ప్రారంభం

*గూడూరు, జూలై 29, ప్రభాతవార్త*

గూడూరులోని 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మట్టెవాడ బ్రేకర్‌ను మహబూబాబాద్ విద్యుత్ ఎస్ఇ పి విజేందర్‌రెడ్డి, డిఇ పి విజయ్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బ్రేకర్ ప్రారంభం వల్ల దీని పరిధిలోని మట్టెవాడ, ఊట్ల, హనుమాన్‌తండా గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే అంతరాయాలు తగ్గుతాయన్నారు. ఈ బ్రేకర్ ఏర్పాటు చేయడం వల్ల గతంలో ఉపయోగించిన మచ్చర్ల బ్రేకర్‌కు ఉపశమనం కలుగుతుందన్నారు. అనంతరం సబ్‌స్టేషన్ సమీపంలోని కేశ్యాతండాలో నిర్వహించిన పొలంబాట కార్యక్రమంలో వారు రైతులకు పలు సూచనలు చేసారు. ఇళ్లల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో పాటించాల్సిన విద్యుత్ భద్రతా చర్యల గురించి వివరించారు. విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ ఉపకరణాలు ఉపయోగించే ముందు తడి చేతులతో వాటిని తాకరాదని, గాలివానలకు ఎక్కడైనా విద్యుత్‌లైన్లు తెగిపడినట్లు గుర్తిస్తే వెంటనే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారమివ్వాలని కోరారు. విద్యుత్ భద్రతా చర్యల గురించి సిబ్బందికి కూడా ఈ సందర్భంగా పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో గూడూరు ఎడిఇతో పాటు ఏఇలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి రక్షణ కల్పించేందుకే ఓఆర్ఎస్

### ఓఆర్ఎస్ ఢీహైడ్రేషన్ నుండి కాపాడుతుంది

### .ఎయిమ్స్ ఢీన్ అకమడిక్స్‌డా.నితిన్ అశోక్ జాన్

*బీబీనగర్, జూలై 29 ప్రభాతవార్త:*

ఆరోగ్యానికి రక్షణ కల్పించేందుకే ఓఆర్ఎస్ పనిచేస్తుందని, ఢీహైడ్రేషన్ నుండి తక్షనం ఉపశమపం కల్పిస్తుందని ఎయిమ్స్ ఢీన్ అకమడిక్స్ డా.నితిన్ అశోక్ జాన్ అన్నారు. మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో పీడియాట్రిక్ విభాగం ఆద్వర్యంలో జూలై 25 నుండి 29 వరకు ప్రపంచ ఓఆర్ఎస్ ఓఆర్ఎస్ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో నీటి శాతం పెంచడానికి ఓఆర్ఎస్ ఉపయోగపడుతుందన్నారు. ఓఆర్ఎస్ తాగితే డీహైడ్రేషన్ తగ్గుతుందని ఓఆర్ఎస్ ప్రాముఖ్యతపై రోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా, డాక్టర్లు సంగీత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున్న బొడ్డుపల్లి సైదులు



*రామన్నపేట, జూలై 29 ప్రభాతవార్త*

తెలంగాణ యోగా టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డును మండలానికి చెందిన మరి సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు అందుకున్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన తెలంగాణ యోగా టీచర్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఎంపిక చేసినట్లు జిల్లా శాలివాహన కుమ్మరి సంఘం కన్వీనర్ ధర్దేపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన కులానికి ఆణిముత్యం సైదులు అని, ఇంకా మరెన్నో అవార్డులు అందుకోవాలని తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత సైదులు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోకన్వీనర్ ఓరుగంటి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుమ్మడిపల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు, బలరాం , తాడూరి సత్యనారాయణ, చిట్టిమల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు




## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయం

*రామన్నపేట, జూలై 29 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి అన్నారు. మండలంలోని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంగళవారం సేవా భారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మన్నే పద్మా రెడ్డి విద్యార్థులకు వంట సౌకర్యార్థం బర్నర్ ఐరన్ గ్యాస్ స్టవ్ ను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్వామి మాట్లాడారు. దాతలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ వంట చేయడంలో ఎదురు అవుతున్న ఇబ్బందులను వారికి వివరించి కోరగానే గ్యాస్ స్టవ్ ను అందించడం సంతోషదాయకమని తెలిపారు. అనంతరం దాత మనె పద్మారెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అది సర్పంచ్ కట్ట యాదయ్య, మిర్యాల శ్యామ్ సుందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్

*అడ్డగూడూరు, జూలై 30 ప్రభాతవార్త:*

మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి 31 నేడే స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు మంగళవారం ప్రిన్సిపాల్ బి.విజిన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జత జిరాక్స్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అదే రోజు విద్యార్థుల మెరిట్ ఆధారంగా పరిమితి గల ఖాళీ సీట్లకు ఎంపికైన విద్యార్థులు జాబితా ప్రదర్శిస్తామని ఆమె తెలిపారు

## విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

*మోత్కూర్ జులై 29 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెంటాన్స్ పాఠశాల ఆవరణలో పసల విజయ జన్మదినం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సెంటాన్స్ పాఠశాల ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్ష నిర్వహించి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సెంటాన్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పసల విజయ మరి య న్న విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



# స్కానింగ్ సెంటర్‌లపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి

**- గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం**

**- వైద్యాధికారులు స్పెషల్‌డ్రైవ్ చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూలై 29 ప్రభాతవార్త :*

గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరంఅని, స్కానింగ్ సెంటర్లపై వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం1994పై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డిసిపి రాజమహేంద్రనాయక్‌లు వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా



జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జున రావు వివరిస్తూ జిల్లాలో 30స్కానింగ్ సెంటర్‌లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయినా, వాటిపై స్కానింగ్ ధరలు పేర్కొనక పోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. అంతేగాక స్కానింగ్ సెంటర్‌లో మొదటిసారి తప్పుచేస్తే 10వేల జరిమానాతోపాటు 1సంవత్సరం జైలుశిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50వేలు జరిమానా 3సంవత్సరాల జైలుశిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానాతోపాటు 5సంవత్సరంలు జైలుశిక్ష ఉంటుందని తెలియజేశామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్‌లపై పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘా పెంచాలన్నారు. ప్రధానంగా పాలకుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు. ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని, అనుమతి పొందాలన్నారు. గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యులు స్కానింగ్ సెంటర్‌లలో విధులు నిర్వహించాలన్నారు. ప్రతీఒక్కరికి ఒకరిపోర్ట్ ఫామ్ఎఫ్ ద్వారా ప్రతినెల 5వ తేదీన అందజేయాలన్నారు. స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంసిహెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, టిబి ప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణకుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి మెట్లదారి..- మరమ్మతులు మరిచిన అధికారులు

*జనగామ టౌన్, జూలై 29 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని నెహ్రూపార్క్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు రైల్వేలైన్ క్రాస్ చేయడం కోసం ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులు నోచుకోక శిథిలమైపోతున్నదని, అధికారులు -పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. మంగళవారం వారు బ్రిడ్జి మధ్యలోని రైల్వే ట్రాక్ ఇరువైపులా మెట్ల దారిని, అక్కడి దారుణ పరిస్థితిని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 40సంవత్సరాల క్రితం జనగామ పట్టణంలో మధ్యన ఉన్న రైల్వే లైన్ వల్ల వాహనదారులకు ప్రయాణికులకు రాకపోకలకు రైలుగేటు పడ్డప్పుడు ఇబ్బందులు కావడం అలాగే ప్రమాదాలు జరిగిన సందర్భాలు



ఘటనలు అనేకం ఉండటం వల్ల ఆనాటి ప్రభుత్వం నెహ్రూపార్క్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ముందు చూపుతో బ్రిడ్జి నిర్మాణం చేసిందని తెలిపారు. నాటినుండి నేటి వరకు 40సంవత్సరాలు గడిచిన బ్రిడ్జికి, మెట్లమార్గానికి కనీస మరమ్మత్తులు కూడా ఇప్పటివరకు చేయలేదని దీని ఫలితంగా ఎక్కడికక్కడ పెచ్చులూడి పడి పగుళ్లు బారాయన్నారు. ముఖ్యంగా బ్రిడ్జి మధ్యలో రైల్వేలైన్ కు ఇరువైపులా మెట్ల దారి దాని చుట్టూ ఉండే రైలింగ్ కూలిపోయిందని, కనీసం ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు పెచ్చులు ఊడి క్రింద నడిచే ప్రజలపైన, వాహనదారుల పైన పడే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులను బ్రిడ్జి తనిఖీ నిర్వహించి మరమ్మత్తులు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆదేశాలు జారీచేయాలని కోరారు. లేకుంటే ఈ విషయమై ప్రజలతో కలిసి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు మంగ మల్లేశం, రమేష్, బూడిది ప్రశాంత్ పాల్గొన్నారు.

# దేశానికి సేవ చేసే పౌరులుగా పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి

**-సృజనాత్మకతను అభివృద్ధి చేస్తేనే చదువులో అద్భుతాలు సాధిస్తారు..**

**-వండర్ బుక్ ఆఫ్ వరల్డ్‌లో స్థానం దక్కించుకోవడం అభినందనీయం**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాళేశ్వరం, జులై 29, ప్రభాతవార్త

విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కాళేశ్వరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో న్యూటన్ సిద్ధాంతాలపై నిర్వహించిన దశావతారంపై నిర్వహించిన "వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతికశాస్త్రంలో చేసిన దశావతారం ప్రదర్శన ఆకట్టుకుందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం దక్కించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష య సాధనకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. కష్టమైన భౌతికశాస్త్రంలో 10 మంది విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మధ్యలో ఇతర అంశాలతో మిళితంగా సమాధానాలు ఇవ్వడమేకాక, శాస్త్రవేత్తల పేర్లు, చిత్రాలను గుర్తుపెట్టుకొని



అద్భుతంగా వివరించిన విధానాన్ని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని, అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు లక్ష ్యం పెట్టుకుని కృషి, పట్టుదలతో చదవాలని అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను భవిష్యత్తులో ఏమి అవుతారని అడుగగా లాయర్, ఐఐటీ ఇంజినీర్, డాక్టర్, ఉపాధ్యాయులు, లెక్కల ప్రొఫెసర్ అవుతామని చెప్పగా అభినందించారు. ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు వల్ల ఏ పదవినైనా సాదించగలమని అలాంటి ఉపాధ్యాయుల వల్లనే నేను కలెక్టర్ కాగలిగానని తెలిపారు. భౌతికశాస్త్రంలో న్యూటన్ గమన నియమాలపై అక్షయ ప్రదర్శించిన దశావతారం మాదిరిగానే సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను



వెలికితీసేందుకు, వారిలోని పౌష్టిక మేధస్సును పదిలపరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం కను బొమ్మలతో మహాదేవపూర్ 8వ తరగతి విద్యార్థులు చేసిన కోడింగ్ వీక్షి ంచారు. ఈ టెక్నిక్ ద్వారా మాటలు, పాటలు లేదా సంకేత భాషల అవసరం లేకుండా కేవలం కనుబొమ్మల కదలికలతో ఒకరు రాసిన వాక్యాన్ని మరో విద్యార్థి కనుబొమల ద్వారా గ్రహించి ఖచ్చితంగా చెప్పగలగడం పట్ల అభినందించారు. అనంతరం భౌతిక శాస్త్రంలో న్యూటన్ నియమాలను అవధానం చేసిన విద్యార్థిని అక్షయకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రశంసా పత్రాన్ని, మెడల్‌ను అందచేశారు. ఇట్టి కార్యక్రమానికివండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ సిద్ధం అరుణ్ కుమార్ వ్యవహరించారు. హెచ్ఎం రాజేందర్, పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంఈఓ ప్రకాష్ బాబు, ఉపాధ్యాయులు మడక మధు తదితరులు

# వ్యర్థాలను దహనం చేయడం వల్ల ఉత్తమమైన ఎరువుగా వినియోగించవచ్చు..

*-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ*

*-కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ*

*-సరస్వతి ఘాట్ వద్ద గోదావరి ఉధృతి పరిశీలన*

*-గోదావరికి వచ్చే భక్తులపై పోలీస్ శాఖ నిఘా ఉంచాలి*

*-పిండ ప్రధానం చేయు భవనాన్ని అందుబాటులోకి తేవాలి..*



*కాళేశ్వరం, జులై 29, ప్రభాతవార్త*

ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను దహనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఉత్తమమైన ఎరువుగా వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యర్థాల దహన వాటికను పరిశీలించి దహన ప్రక్రియ, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సరస్వతి ఘాట్ వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచే దిశగా ఈ చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధులు భారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల హెల్త్




ప్రొఫైల్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చికిత్స తీసుకుంటున్న ప్రజలను ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వ్యాధులు బారిన పడి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోందని స్నానాలు చేసే భక్తులకు గోదావరిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ నిరంతరం గోదావరి వద్దకు వచ్చే భక్తులపై నిఘా ఉంచాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే స్పందించాలని గోదావరి నీటి మట్టం ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తే తీర ప్రాంత ప్రజలకు తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు వంటి అత్యవసర వనరులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో



స్థానిక రెవెన్యూ అధికారులను లేదా కంట్రోల్ రూమ్ 9030632608నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. పిండ ప్రదానం చేయు భవనాన్ని అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఈఓ మహేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ సుష్మిత, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ లో చేయూత పెన్షన్ దారుల సన్నాహ సభ జయప్రదం చేయండి



*అనంతగిరి జులై 29 ప్రభాత వార్త:*
హుజూర్ నగర్ లో ఆగస్టు 1న నిర్వహించనున్న వికలాంగుల చేయూత పెన్షన్దారులు సన్నాహక సభ ఉందని,సభను విజయవంతం చేయాలని, సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నాడని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్మాదిగ పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోజిల్లా అధికార ప్రతినిధి, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు,వీహెచ్పీఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు రావి స్నేహలత చౌదరి ఆధ్వర్యంలో గ్రామాల వారిగా వృద్ధులు ఒంటరి మహిళలు వితంతువులు వికలాంగుల నూతన కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులు చేయూత పెన్షనాదారులతో వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలైనా పెన్షన్ పెంచకపోవడం దారుణమన్నారు.వికలాంగులకు తా రూ.4016 ఉన్న పెన్షన్ రూ.6000 చేయూత పెన్షన్ దారులకు రూ.4000 ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక పెన్షన్ దారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లోటు బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ లో పెన్షన్ పెంచి ఇస్తుంటే మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో పెన్షన్ పెంచకుండా ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుకుంటూ తెలంగాణ కో కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తోందన్నారు.పద్మశ్రీ మందకృష్ణ నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని,ఆగస్టు 1న హుజూర్ నగర్ సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండపల్లి సూరి,ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు, వివిధ గ్రామాలల్లో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలంతా పార్టీలోనే కొనసాగుతున్నారు



*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*
గ్రామానికి చెందిన కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారని మండలంలోని జీడిగడ్డతండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు బోంద్యాలు అన్నారు. గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు బిజెపిలో చేరారని వచ్చిన ఘటన నేపథ్యంలో మంగళవారం గ్రామంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం, ప్రోత్సాహంతో గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మొదటి నుండి పార్టీని నమ్ముకొని పనిచేస్తున్నారన్నారు. అలాంటిది బిజెపిలో చేరారని చెప్పడం సరికాదన్నారు. ఇక ముందు కూడా కార్యకర్తలు పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుగులోతు శ్రీను, గుగులోతు లచ్చిరామ్, గుగులోతు వీరస్వామి, భూక్యా రాములు, గుగులోతు హరి, నర్సింహా, విష్ణు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడు పాఠశాలలో వనమహోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*



మండలంలోని పాపయ్యపేట గ్రామశివారు నాయకపోడు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాల హెచ్ఎం బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. చెట్ల వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడుకొని పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జాటోతు పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇండ్ల సమ్మయ్య, వెంకటమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*
దొంగతనం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మహారాష్ట్రకు చెందిన బాల ధనిరామ్ బానోతు గత ఏడాది తోపనగడ్డతండా గ్రామంలో బాదావత్ సునీత ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. రెండు జతల బంగారు కమ్మలు, 20 గ్రాముల వెండి పట్టీలను అపహరించుకుపోయాడని తెలిపారు. అప్పటి నుండి దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని జల్లి గ్రామంలోని క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడన్నారు. వెంటనే అనుమానం వచ్చి అతన్ని పట్టుకొని విచారించగా తోపనగడ్డతండాలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి సోమవారం రాత్రి రిమాండ్ పంపినట్లు ఆయన తెలిపారు.

## గంధ మల్ల ప్రాజెక్టును పూర్తి చేస్తాం... నూతన రేషన్ కార్డుల పంపిణీ : ఉత్తమ్



*ఆలేరు జులై 29 ప్రభాతవార్త*
ఆలేరు నియోజకవర్గంలో గంధ మల్ల రిజర్వాయర్ 500 కోట్లు, భూమి కొనుగోలుకు 27 కోట్లు నిధులు మంజూరు చేసి రిజర్వాయి పనులు పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆలేరు పట్టణంలో దినేష్ గార్డెన్ లో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు బంగారు భవిష్యత్ ఉందని, ఆలేరు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండేవని, మా ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలలలోనే 7 లక్ష 95 వేల రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమైందని అన్నారు. ప్రతి పేదోడు సన్న బియ్యం ఇష్టంతో తింటున్నారని పేర్కొన్నారు

జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్దిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పంతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.

## స్వాతి మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29*
మండలంలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన వనసం స్వాతి మంగళవారం ఆకస్మికంగా అకాల మరణం చెందారు.సమాచారం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29*
మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయంను సందర్శించడానికి వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు డా॥చారకొండ వెంకటేష్,ఆచార్య పిఎల్.విశ్వేశ్వర రావులను మార్గ మధ్యలో యువజన నాయకులు వడ్డేపల్లి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి మండలంలో ఉన్నటువంటి విద్య సమస్యలపై చర్చించి విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం విద్యను అందించాలని కోరారు. అదే విధంగా నార్కట్‌పల్లి మండలంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాల కళాశాలలో ఉన్నటువంటి వైఫల్యాలను వివరిస్తూ తెలియజేసారు.విద్య కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మైనార్టీ నాయకులు ఎస్.కె.జానీ, బోడ నవీన్, ముప్పిడి కుమార్, కొత్తూరు నవీన్ ,బోడ రాజీ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యన్నను పరామర్శించిన భరత్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29*



నల్గొండ ఐకాన్ హాస్పిటల్ లో స్వల్ప అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్నను నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ మంగళవారం పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మీషన్లు

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*
మండల కేంద్రం చెన్నారావుపేటలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల(దుగ్గొండి మండలం) కళాశాలలో చేరేందుకు స్పాట్ అడ్మీషన్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ జయలక్ష్మి తెలిపారు. కళాశాలలోని ఎంపిసిలో 16, బిపిసిలో 21 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన బాలికలు తగు సర్టిఫికెట్లతో ఈ నెల 31న జరిగే స్పాట్ అడ్మీషన్లకు హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.